# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 28 ఫిబ్రవరి 2024 | పేజీలు 11


## కార్యకర్తలకు అండగా టిడిపి

### తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ రాయదుర్గం నియోజకవర్గ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తెలిపారు. కనేకల్లు మండలం గోపులాపురం గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టు వార్తతో మరణించిన తలారి వన్నూరప్ప కుటుంబాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వైసిపి ప్రభుత్వం చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసిందన్న ఆవేదనతో రాష్ట్రంలో దాదాపుగా 217మంది మరణించారన్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమం ద్వారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆ కుటుంబాలను పరామర్శిస్తున్నారన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందించిందన్నారు. అదే విధంగా గోపులాపురం గ్రామంలో మరణించిన తలారి వన్నురప్ప కుటుంబానికి కూడా రూ.3 లక్షలు మంగళవారం నేరుగా వారి ఖాతాలో జమ చేశారని తెలిపారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఏడుగురు అకాల మరణం

మిగతా 2లో



### ఎన్నికల విధులను

## నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అరుణ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయడం శిరోధార్యమని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారులు దినచర్య, క్లైముల పరిష్కారం, పోలింగ్ స్టేషన్ల లో మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గర నుంచీ సిబ్బంది అంతా భారత ఎన్నికల సంఘం ఆధీనంలోనే పనిచేస్తారన్నారు. కమిషన్ ఇచ్చిన నిబంధనల మేరకు పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతీఒక్కరూ నిష్పాక్షికంగా విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన బుక్‌లో ఉన్న అంశాలపై ఎన్నికల సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. సెక్టార్ మరియు పోలీసు సెక్టార్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,ఆయా పోలింగ్ కేంద్రాలలో క్షేత్రస్థాయిలో నియోజకవర్గ ఎన్నికల

మిగతా 03



### రోడ్డు పనులను అడ్డుకున్న

## వైసీపీ నాయకులు

**అభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటు అని తెదేపా నాయకులు ధ్వజం**

**సొంత నిధులతో పనులు చేయిస్తున్న టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు**

**ఓర్చుకోలేక అక్కసు వెలగక్కుతున్న వైఎస్సార్సీపీ నేతలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండాల్సిన అధికార పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకొని తమ నీచ నికృష్ట బుద్ధిని చూపుతున్నారు. గ్రామాలలో రోడ్లు లేక ప్రజలు తీవ్ర అవస్తలు పడుతున్న వారికి ఏమాత్రం కనికరం ఉండదు. గ్రామ అభివృద్ధి కానీ వార్డుల అభివృద్ధి కానీ వారికి అవసరం లేదు కేవలం తమ నీచ రాజకీయాలను వాడుకొని అధికార బలంతో అడ్డుకోవడం వారి ప్రధాన లక్ష్యం. అభివృద్ధి పనులు చేయరు చేసే వారిని అడ్డుకోవడం వారి కుటిల రాజకీయానికి నిదర్శనంగా మారింది.

మిగతా 02

### ఎన్ని అడ్డంకులు సృష్టించినా ముందుకెళ్తాం

**అమిలినేని సురేంద్రబాబు**



ప్రజాక్షేత్రంలో అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ప్రజలకు మంచి చేస్తున్న అంశాలను అడ్డుకుంటే వెనుదిరిగేది లేదు వాటిని అధిగమించి ముందుకు వెళ్తాను. తనకు ప్రజల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తన ప్రధాన ఎజెండా. దీనికోసం ఎంత దూరమైనా వెళ్తాను. తన నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మంచి జరుగుతుందంటే దానికోసం ఎంత దూరమైనా వెళ్తాను.



### పాల వెల్లువ కార్యక్రమాలు

## ప్రారంభం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాల వెల్లువ కార్యక్రమా లు మంగళవారం జిల్లా వ్యాప్తంగా జేసీ, జెడ్పీ సీఈఓ, ప్రారంభించారు. రాప్తాడు మండలంలోని , రాప్తాడు-1, ప్రసన్నాయపల్లి, బొమ్మేపర్తి గ్రామాలలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వైకోమ్ నదియాదేవి పాల్గొని పాల వెల్లువ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రైతులు జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. రైతుల ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన పెంచుకొని ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆమె అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో రాప్తాడు మండలమునకు సంబంధించి జగనన్న పాల వెల్లువ కార్యక్రమం పై మండల, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పాల సేకరణ ఎక్కడ ఆగకుండా చూడాలని ఆదేశించారు.

## జిల్లాలో అట్టహాసంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ప్రారంభం

### పాల సేకరణను వేగవంతంగా చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



మిగతా 03

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ సీఈఓ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ని జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. జెడ్పి సీఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆమె జిల్లా ఎస్పీని కలవడం విశేషంగా మారింది.

### పామిడి తహశీల్దార్ కార్యాలయంపై

## ఏసీబీ దాడులు

**రోజురోజుకు పెరుగుతున్న ఏసీబీ కేసులు**

**లంచగొండి ఉద్యోగుల మాయాజాలం**

**సామాన్యులను పట్టిపీడిస్తున్న అధికార రక్కసులు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :**



గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని పామిడి తహసిల్దార్ కార్యాలయం పై మంగళవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. పామిడి మండలం అనంపల్లి గ్రామానికి చెందిన శేషాద్రి అనే రైతు తన సోదరునితో వ్యవసాయ పొలంలో మ్యూటేషన్ నిమిత్తం పేరు మార్చేందుకు తాసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ రూ. 10000 లంచాన్ని డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దీంతో రైతు తాను అంత ఇచ్చుకోలేనని 6000 అందిస్తానని ఆర్ఐకు సమాధానం చెప్పాడు. ఈ అంశానికి సంబంధించి లావాదేవీలు జరగాలంటే తప్పనిసరిగా నగదును అందించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంబంధిత రైతుపై తీవ్ర వత్తిడి చేశాడు. దీంతో తప్పని పరిస్థితుల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్కు డబ్బులు చెల్లించేందుకు ఒప్పుకున్నాడు. దీంతో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కార్యాలయంలో ఉన్న ఆర్ ఐ రైతు శేషాద్రి నుంచి నగదును తీసుకుంటుండగా దాడి చేసిన ఎసిబి అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్

మిగతా 02

## టిటిడి వెంకటేశ్వర ఆపన్న హృదయ పథకానికి పత్తి చంద్రశేఖర్ రూ.లక్ష వితరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:తిరుమల తిరుపతి దేవస్థానం చిన్నపిల్లల గుండె ఆపరేషన్ల కోసం ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర ఆపన్న హృదయ పథకానికి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ రూ లక్ష రూపాయలు వితరణ గావించారు. మంగళవారం చెక్ ను టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మారెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు అశ్వర్థ నాయక్ సమక్షంలో అందజేశారు. తన మాతృమూర్తి పత్తి సరోజమ్మ కోరిక మేరకు రూ లక్ష రూపాయల వితరణ చేసినట్టు పత్తి చంద్రశేఖర్ తెలిపారు.

## 'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం' కార్యక్రమంకు హాజరైన బెలుగుప్ప మండల నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి సికే కన్వెన్షన్లో జరిగిన 'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం' సమావేశానికి మండల కన్వీనర్ మచ్చన్న, జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు తరలి వెళ్లడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గంలో మండలానికి ఇద్దరు చొప్పున వైఎస్ఆర్సిపి నాయకులు (మండల కన్వీనర్లు, జేఏసీ కన్వీనర్లు) మంగళగిరి కి సమావేశానికి మంగళ



వారం తరలి పోవడం జరిగింది "మేము సిద్ధం బూతు సిద్ధం" వర్క్ షాప్ లో జగన్మోహన్ రెడ్డి సూచించిన విషయాలు అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమయత్తము కావాలని 175 నియోజకవర్గాల్లో వైసీపీ జెండా ఎగరవేయాలని ఇందుకోసం జరిగిన మంచిని ప్రజలకు వివరించాలని రానున్న 45 రోజుల కీలకమని చిన్న మార్పులే తప్ప ఉన్న ఇన్చార్జిలే అభ్యర్థులుగా ఉంటారని ఓటర్లను ఎన్నికల్లో కనీసం ఐదుసార్లు అయినా కలవాలని అందరు సమన్వయంతో పని చేయాలని సూచించారని నాయకులు తెలిపారు. వైయస్సార్సీపి పార్టీఆదేశాల మేరకు పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఉరవకొండ నియోజకవర్గ లోని ఉరవకొండ, బెలుగుప్ప, కూడేరు, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల పార్టీ అధ్యక్షులు, ఆయా మండలాల జేసిఎస్ హాజరయ్యారు.

## 'నిజం గెలవాలి' బాధితులకు ఆర్థిక సహాయం



గుత్తి, మేజర్ న్యూస్ : స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సంఘటన మనోవేదనకు గురై మరణించిన సందర్భంగా నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గేలావాలి కార్యక్రమంలో భాగంగా బేతాపల్లి గ్రామంలో మరణించిన జయమ్మ కుటుంబానికి మంగళవారం రూ.3లక్షలు అర్థిక సహాయం అందజేశారు. గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జ్ ఆర్.జితేంద్ర గౌడ్ అదేశాల మేరకు అయన సోదరుడు హరినాథ్ గౌడ్ మండలంలోని బేతాపల్లికి గ్రామంలోని బాదితరాలు జయమ్మ నివాసం వెళ్లి మరణించిన జయమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాదిత కుటుంబానికి రూ.3లక్షలు చెక్కును అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేదలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండ ఉంటుందని అయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దిల్కాశీనా, శ్రీనివాస్ యాదవ్, పల్లా సాంబ శివ యాధవ్, నాగేంద్ర, గోవర్ధన్ గౌడ్, సూరి, అగ్గి రాముడు, నాగరాజు, నారాయణ స్వామి యాదవ్తో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్



కదిరి, మేజర్ న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహంపై మంగ ళవారం తాడేపల్లిలోనీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, నూతన సమన్వ 1యకర్తలతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన విస్తృ తస్థాయి సమావేశానికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ విజయానికి అవస రమయ్యే ప్రణాళికల ను రూపొందించడంతో పాటు ఎన్నికలకు ఏ విధంగా సిద్ధం కావాలో దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురిం చి ప్రతి ఒక్కరికి వివరిస్తూ రాబోయే ఎన్నికలలో 175కు 175 సీట్లు గెలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి అవస రమయ్యే సలహాలు, సూచనలు అందిం చినట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి అధికారం చేపడితేనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయనే విషయాన్ని గ్రామస్థా యి వరకు వివరించేలా పార్టీ నాయకులను సూచించినట్లు తెలిసింది. ఈ సమావే శానికి కదిరి నియోజ కవర్గానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, సర్పం చులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు.

## గుత్తిలో జరిగే మాదిగల విస్తృత స్థాయి సమావేశానికి వేలాదిగా తరలి రండి

### కేబి మధు మాదిగ పిలుపు



శెట్టూరు, మేజర్ న్యూస్ : నేడు గుత్తిలో మాదిగ-మాదిగ ఉపకులాల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవయుగ అంబేద్కర్, మహాజన నేత మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై ఫిబ్రవరి 6, 7, 8వ తేదీలలో సుప్రీంకోర్టులో పూర్తి స్థాయి విచారణ జరిగి కోర్టు తీర్పు రిజర్డ్ చేయబడినది. ఎస్సీ వర్గీకరణ త్వరలో జరగబోతున్నదని సాంకేతాన్ని పూర్తి స్థాయిలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న మాదిగ ఉపాకులాలకు తెలియజేసే విధంగా ప్రచారం చేయాల్సినటువంటి అవసరం ఉందని ఏడు మంది న్యాయ మూర్తుల ధర్మాసనం తీర్పు విడుదల కోసం మనం ఇంకా పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని వర్గీకరణ పూర్తిస్థాయిలో సాధించుకోవాల నేటువంటి అంశాలమీద ప్రతి మాదిగ ప్రజలకు తెలియజేయడానికి ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ఈ నెల 28-2-2024న ఉదయం 11గంటలకు అనంతపురం జిల్లా గుత్తి పట్టణం సీతార కళ్యాణ మండపంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ముఖ్య కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సామ్రాట్ కేబి మధు మాదిగ కళ్యాణదుర్గం వచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్ కేబి మధు మాదిగ యర్రబోరెపల్లి నరసింహులు, సీనియర్ నాయకులు గోవిందప్ప, నూతిమడుగు ముత్యాలు, నారాయణ, ఎంఎస్ఎఫ్ కళ్యాణ్, అనిల్ వడ్డే, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ జయంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ చిత్రపటానికి సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి , కార్యదర్శి పి.రమలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు ఉమా మోహన్ రెడ్డి మాట్లాడు తూ మన దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాల ను అర్పించిన మహాత్ముడు మనకు దూరమైన రోజున ఆయన కు నివాళులు అర్పించడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ ఎం మోహన్ రెడ్డి , ఉపగ్రంధాలయ అదికారి వి. సుబ్బరత్న మ్మ సిబ్బంది ఇంతియాజ్, కావేరి, సరస్వతి, ఉజ్జినేశ్వరి ,విద్యార్థులు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులను అడ్డుకున్న వైసీపీ నాయకులు

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి ఎవరు చేసినా ఎక్కడ చేసినా దానిని స్వాగతించాల్సిపోయి ఇలా అడ్డుకోవడం ఏంటని అక్కడి గ్రామస్తులు ప్రజలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు.

ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదే శం పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన అమిలినేని సురేంద్రబాబు తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగం గా మంగళవారం ఆత్మకూరు నుంచి బాల వెంకటాపురం గ్రామానికి 9 కిలో మీటర్ల మేర రోడ్డు గుంతల మయంగా అధ్వాన్న స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకొని దానికి తన సొంత నిధులతో మరమ్మత్తులు చేసేందుకు ఆయన పనుల ను మొదలుపెట్టారు. విషయం తెలుసు కున్న అధికార పార్టీకి చెందిన నేతలు నాయకులు హుటాహుటిన సంఘటనా స్థలానికి రోడ్డు పనులు జరుగుతున్న నుసి కొట్టాల వద్దకు చేరుకొని పనులను ఏ విధంగా చేస్తారంటూ అడ్డుకొని తమ అక్కసును వెళ్లగక్కారు. ఈ అంశానికి సంబంధించి సంబంధిత సచివాలయంలో ఫిర్యాదు కూడా చేసి అభివృద్ధి పనులను అడ్డుకొని నీచ నికృష్ట వ్యవహారానికి తేరలేపారు. వారు వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా తప్పు పట్టారు. గ్రామానికి రోడ్లు వస్తుంటే అడ్డుకుంటారా అంటూ గ్రామస్తులు వారిని పెద్ద ఎత్తున ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకోవడం గ్రామాలను నాశనం చేయడమేనని పెద్ద ఎత్తున వారిపై వ్యతిరేకత పెలుబుకింది.

## పామిడి తహశీల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

మొదటి పేజీ తరువాయి

క్రాంతికుమారు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ అంశానికి సంబంధించి సంబంధిత అధికారులపై కూడా చర్యలు ఉంటాయని ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా జిల్లాలో లంచాలకు పాల్పడుతున్న అధికారుల వ్యవహారాలు రోజురోజుకు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. ఏ కార్యాలయంలో చూసిన ప్రభుత్వ ఉద్యోగులు లంచాలకు అలవాటు పడి ఇష్టానుసారంగా సామాన్య ప్రజలను లంచాల పేరుతో వేధించుకు తింటున్న సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఏసిబీ అధికారులలో ప్రత్యేక నిఘా వేసి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైకాపా పాలన నిరుపేదలకు మెరుగైన వైద్యం

### రాకెట్లలో ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా పాలన లో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు పెన్నహోబిలం ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ఎం. అశోక్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం అశోక్ కుమార్ , స్థానిక వైకాపా నాయకులు నాగరాజు గ్రామంలోని 911 మందికి ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా 58 నెలల పాలనలో వైద్యానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చి గ్రామస్థాయిలోనే నిరుపేదలకు వైద్య సేవలను అందించినట్లు చెప్పారు. అదేవిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి గ్రామస్థాయిలోనే ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న బాధితులను గుర్తించి వారికి వైద్య సేవలు అందించినట్లు గుర్తు చేశారు. గతంలో రూ.4లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ వైద్య సేవల వ్యయాన్ని రూ 25 లక్షలకు పెంచినట్లు తెలిపారు. హెల్త్ కార్డులు లేని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం పద్మావతి గ్రామ వాలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టిడిపి

మొదటి పేజీ తరువాయి

చెందారని తెలిపారు. భవిష్యత్తులో గోపులాపురం గ్రామానికి నారా భువనేశ్వరి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తలారి వన్నురప్ప అకాల మరణం పార్టీకి తీరని లోటని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆ కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, బసవరాజు, యువత బాయినేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా అధికారంలోకి వస్తే... భవన నిర్మాణ కార్మికులకు మెరుగైన ఉపాధి

## తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైకాపా పాలనలో ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రకృతి సంపదను దోచేస్తున్నారని, ప్రకృతి సంపద ఇసుకను డబ్బులు వెచ్చించి కొనుక్కునే పరిస్థితిని జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, దీంతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించగా పయ్యావుల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాపీ మేస్త్రీలకు ఉపాధి కరువైందని తెలిపారు. తెదేపా పాలనలో ఉచిత ఇసుక విధానం అమలులో ఉండేదని గుర్తు చేశారు. జగన్ పాలనలో ఇసుకను అధిక ధరలు వెచ్చించి కొనుక్కునే పరిస్థితి నెలకొందన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన సామగ్రి ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయని, సామాన్యులు సైతం ఇల్లు కట్టుకోలేని పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన వైకాపా ప్రభుత్వం వారిని రోడ్డున పడేసిందని విమర్శించారు. అందరికీ సమాన ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు రసూల్, తాపీ మేస్త్రీలు భాష, నజీర్, మల్లికార్జున, ఖాదర్, పార్టీ నాయకులు రామాంజనేయులు, ఏళ్ళ తిమ్మప్ప, కలందర్, రహంతుల్లా, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల రాకతో... కాంగ్రెస్ పార్టీ బలోపేతం

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల కోసం ఇందిరమ్మ గ్యారెంటీ పథకం కింద రూ.5వేలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాకతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిని కూడగట్టుకుందని, అనంతపురం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన న్యాయ సాధన సభకు అశేష జనవాహిని తరలిరావడమే ఇందుకు నిదర్శనమని ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక సత్యం కన్వెన్షన్ హాల్లో ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి అబ్బాస్, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. రెండు రోజుల క్రితం అనంత కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన న్యాయ సాధన సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశం ప్రజల్లో మార్పును తీసుకొచ్చిందని, దీంతో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వామపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని, అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా పార్టీలను దీటుగా ఎదుర్కొంటుందని తెలిపారు. వలస కూలీలను ఆపేందుకు సోనియా గాంధీ రాష్ట్రంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేసినట్లు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల కోసం ఇందిరమ్మ గ్యారెంటీ పథకం కింద నెలకు రూ.5వేలు ఇచ్చే కార్యక్రమం అమలు చేస్తామని చెప్పారు. పేదల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు రానున్న సమావేశాల్లో కాంగ్రెస్ అగ్ర నేతలు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ సాధన సభకు భారీగా తరలివచ్చిన ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు, జన సమీకరణకు విశేషంగా కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ పొడపాటి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, విడపనకల్లు మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, పార్టీ నాయకులు నారాయణస్వామి యాదవ్, హరి, హనుమంతు, లింగన్న, ఎస్సీ విభాగం నాయకులు రమణ, బీసీ విభాగం నాయకులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ డ్రైవ్‌లో ఉద్యోగాలు పొందిన శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల విద్యార్థులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కూల్ క్యాంపస్ డ్రైవ్‌లో భాగంగా 8మంది శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్, ప్రిన్సిపాల్ పి గోపాల్ తెలిపారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ ఆల్ సెక్ టెక్నాలజీస్ వారు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 8మంది కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి కొలువులు సాధించారన్నారు. కంపెనీ ప్రతినిధుల బృందం మంగళవారం కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించి కరస్పాండెంట్ కేసీ హరి కుమార్ మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు తప్పనిసరిగా నైపుణ్యాలు పెంచుకోవాలని తెలిపారు. కళాశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం వివిధ కంపెనీలతో ప్లేస్ మెంట్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఉపాధికి తోడ్పడే విధంగా కళాశాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్య చాలా అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి గోపాల్ మాట్లాడుతూ నైపుణ్యాలు ఉపాధికి మార్గాలని, విద్యార్థులు ఉపాధికి తగిన నైపుణ్యాలు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. మూడు రౌండ్లు ఇంటర్వ్యూలు నిర్వహించగా తుది రౌండ్ కు ఎనిమిది మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి కొలువులు సాధించారు. కొలువులు సాధించిన విద్యార్థులకు 2.6 వార్షిక వేతనం ఇవ్వనున్నట్లు హెచ్. ఆర్ మేనేజర్ రోషన్ తెలిపారు. బృంద చర్చ, హెచ్ ఆర్ రౌండ్‌లో విద్యార్థులు ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించారు. ఎంపికైన విద్యార్థులు బెంగళూరులో గాని, చెన్నైలో గాని ఉద్యోగాలు చేయవలసి ఉంటుందని వారు తెలిపారు. చెన్నైలో నలుగురికి టెక్నికల్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ గా, నలుగురు బెంగళూరు కేంద్రంగా వాయిస్ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కెరియర్ ప్రమోషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వరప్రసాద్, పరిపాలన అధికారి డాక్టర్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు, కళాశాల ప్రజా సంబంధాల అధికారి బసెట్టి క్రిష్ణయ్య, శిక్షణా అధికారి రాకేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

అధికారి, మరియు డీఎస్పీ అధికారి పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఏదైనా పోలింగ్ కేంద్ర పరిధిలో 1500 ఓట్లకు మించి ఉంటే మరో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఎన్నికల కమిషన్ ఆదేశించిన నేపథ్యంలో ఆ మేరకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటరు సవరణ కార్యక్రమం లో వచ్చిన క్లైములు ఫారం 6, 8 లను ఈనెల 29వ తేదీ లోపు పరిష్కరించాలని తెలిపారు. ఫారం 7 క్లైమ్ లపై అన్ని రికార్డులను పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారి ఆమోదంతో తొలగించడానికి చర్యలు చేపట్టాలని పుట్టపర్తి, ధర్మవరం,నియోజకవర్గం ఎన్నికల అధికారులను ఆదేశించారు. జిల్లా సరిహద్దులలో తనిఖీ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈవీఎం,వివి ప్యాట్స్ , హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాల వివరాలు జాబితా సిద్ధం చేసుకొనుట , బ్యాలెట్ ,కంట్రోల్ యూనిట్ పనితీరు మాక్ పోలింగ్ తదితర పనుల నిర్వహణలో పూర్తిస్థాయిలో సంసిద్ధులై ఉండాలన్నారు. పోలీసు సెక్టార్ అధికారులు సంయుక్తంగా కలిసి పార్లమెంటు, ఆయా అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్నీ పోలింగ్ స్టేషన్లను రూట్ వారీగా గుర్తించి వాటిని వెంటనే సందర్శించాలని ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకొని వాటిని పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల లో ర్యా%శీ%పుల ఏర్పాటు, మరుగుదొడ్లు ,ప్రహరీ గోడల నిర్మాణం, తాత్కాలిక మరమ్మత్తులు, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి ,ఫర్నిచర్ తదితర ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఎన్నికల ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎన్నికల సామాగ్రి సిబ్బందిని తరలించే క్రమంలో ఆయా పోలింగ్ స్టేషన్ ల వరకు రహదారులు, వాహనాల రాకపోకల విషయాలను ముందస్తుగా గ్రహించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యాత్మక, అత్యంత సమసాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లయితే అట్టి గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టి తాజా స్థితిగతులతో పాటు గత ఎన్నికల్లో చోటు చేసుకున్న సంఘటనలు వివిధ అంశాల ప్రతిపాదికన వాస్తవ విషయాలను ఆ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న తటస్థ వ్యక్తుల ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకొని సంబంధిత రిటర్నింగ్ అధికారులు తెలుసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లా ఎస్పి మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో నిర్లిప్తత విడనాడాలని, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా, ఎన్నికల కమిషన్ నుంచి కఠిన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గడిచిన ఎన్నికల అనుభవాలను జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అన్నిటికీ సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 390 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించిన సంఘటనలను తప్పనిసరిగా వీడియోరికార్డు చేయాలన్నారు. ఇచ్చిన యాప్‌లలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎస్పి పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే నిబంధనలు, ఆదేశాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, ధర్మవరం ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్య రేఖ, మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి, డీఎస్పీలు, వాసుదేవన్, శ్రీనివాసులు, శ్రీలత, కంజక్షన్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో అట్టహాసంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ప్రారంభం

## పాలసేకరణను వేగవంతంగా చేపట్టాలి

## జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కింద మంగళ వారం ఉదయం జిల్లాలోని అనంతపురం, ఆత్మకూరు, బుక్కరాయ సముద్రం, రాప్తాడు, నార్పల మండలాల్లోని 98 గ్రామాల్లోని 98 ఏఎంసియులు, 2 బిఎంసియులలో పాలసేకరణ ప్రారంభించడం జరిగింది. బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు గ్రామంలో, రాప్తాడు మండలంలోని హంపాపురం గ్రామంలో జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణను తెల్లవారుజామున జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని ఏఎంసియులలో సర్పంచులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణను వేగవంతంగా చేపట్టాలన్నారు. పాల ఉత్పత్తిదారులకు ప్రామాణికమైన ధరలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అనంతపురం, ఆత్మకూరు, బుక్కరాయసముద్రం, రాప్తాడు, నార్పల మండలాల్లోని 98 ఏఎంసియులు, 2 బిఎంసియుల ద్వారా పాలసేకరణ ప్రారంభమైందని తెలిపారు. 5 మండలాల పరిధిలో 8 వేల 9 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఈరోజు ఉదయం దాదాపు 335 మంది రైతుల నుంచి 1,879 లీటర్ల పాలను సేకరించడం జరిగిందన్నారు. రాప్తాడు మండలంలో ప్రత్యేకాధికారి మరియు జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి ఆధ్వర్యంలో, ఆత్మకూరు మండలంలో ప్రత్యేకాధికారి మరియు డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, బుక్కరాయసముద్రం మండలంలో ప్రత్యేకాధికారి మరియు పశు సంవర్ధక శాఖ జెడి సుబ్రమణ్యం, నార్పల మండలంలో ప్రత్యేకాధికారి మరియు డిసిఓ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, అనంతపురం మండలంలో ప్రత్యేకాధికారి మరియు డిఎల్డిఓ ఓబులమ్మ ఆధ్వర్యంలో పాలసేకరణను జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రారంభించడం జరిగిందన్నారు. పాలసేకరణలో ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ప్రతిరోజు అమూల్ ద్వారా ఆయా గ్రామాల్లో ఉదయం, సాయంత్రం పాలసేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనంతపురము పార్లమెంటు
## పరిధిలో అత్యధిక శాతం బీసీలే

- బడుగులం కాదు బడా బాబులం
- వెనుకబడిన వర్గాలు రాజ్యాధికారం కోసం ఆశలు
- ఓట్లు మావి సీట్లు మీవా అంటూ ప్రశ్నిస్తున్న వైనం
- సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏకమవుతున్న సామాజిక వర్గాలు
- అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాలే కీలకం
- బీసీ మార్కుతో వెళ్లాలని టిడిపి ఆలోచన
- గత ఎన్నికల్లో సత్తా చాటిన బలహీన వర్గాల అభ్యర్థులు
- రెండు ఎంపీ రెండు ఎమ్మెల్యే స్థానాలలో బడుగు బలహీన వర్గాల విజయకేతనం
- మరింత మంది అవకాశాన్ని కల్పించేందుకు వైయస్సార్సీపి కృషి
- జిల్లాలో అత్యధిక ఓటర్లు బడుగు బలహీన వర్గాలే





# బీసీ కోటలో బడుగుల సింహనాదం

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక కోసం పెద్ద ఎత్తున తర్జనభర్జ నలు పడుతున్నాయి. గెలుపు గుర్రాల కోసం వెతుకుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలో వెనుకబడిన సామాజిక వర్గాలకు ఎంత మాత్రం అవకాశం కల్పిస్తాయో అన్న ప్రశ్న తలెత్తుతోంది. తమకు తగిన ప్రాధాన్యత కల్పించకపోతే తమ సత్తా ఏమిటో చూపుతామని వెనుకబడిన సామాజిక వర్గాలు అంటున్నాయి. అనంతపురం జిల్లాలో 7 నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో అనంతపురం అర్బన్, తాడిపత్రి, సింగనమల, గుంతకల్లు, రాయదుర్గం ,ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో సింగనమల నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ స్థానంగా కేటాయించారు. గత ఎన్నికలలో ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీలు ఆయా వర్గాల ప్రాతిపదికన సీట్లను కేటాయించారు. అత్యధిక శాతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే సీట్లను కేటాయించారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో బడుగు బలహీన సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు బలమైన అభ్యర్థులుగా ఉన్నారు. ఇప్పటివరకు జిల్లాలో కేవలం రెడ్డి,కమ్మ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులే పెద్ద ఎత్తున ప్రాబల్యం చూపారు.

బీసీల ప్రాధాన్యత ఉన్నప్పటికీ వారిని కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటున్నారు. గత ఎన్నికల్లో పరిశీలిస్తే అనంతపురం అర్బన్ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంత వెంకట్రామిరెడ్డికి టికెట్ కేటాయించగా, తెలుగుదేశం పార్టీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించింది. జిల్లా కేంద్రం కావడంతో బిసి ముస్లిం ఓట్లు అధిక శాతం లో ఉన్నప్పటికీ వారికి కేటాయించకుండా కమ్మ కాపు సామాజిక వర్గాలకు చెందిన వారికే సీట్లను కేటాయించారు. దీంతో బడుగు బలహీన వర్గాలకు ఆయా పార్టీలు పూర్తిగా అన్యాయం చేశాయి. రానున్న ఎన్నికల్లో నైనా బడుగులు అవకాశం కల్పిస్తాయా అన్న ప్రశ్న ఎదురవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అధిక శాతం ఓటర్లుగా ఉన్న బీసీ సామాజిక వర్గాలకు కేవలం రెండు నుంచి నాలుగు శాతం ఉన్న ప్రధాన సామాజిక వర్గాలకు మాత్రమే కేటాయిస్తున్నాయి. గుంతకల్లు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వై వెంకట్రామిరెడ్డికి టికెట్ కేటాయించగా తెలుగుదేశం పార్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన జితేంద్ర గౌడు అవకాశం కల్పించింది. దీంతో ఆ నియోజకవర్గంలో అధిక శాతం ఉన్న బీసీలు బడుగులు ఉన్నప్పటికీ వై.వెంకట్రామిరెడ్డికి పట్టం కట్టారు. జిల్లాలోని అత్యధిక మెజారిటీతో ఆయన గెలుపొంది ప్రత్యేకతను చాటుకున్నారు. బీసీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అక్కడ పార్టీ ప్రభావితం చూపిందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో బోయ యాదవ కులాలకు చెందిన వారు అధిక సంఖ్యలో ఉన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉషశ్రీ కు అవకాశం కల్పించగా, తెలుగుదేశం పార్టీ ఉన్నత సామాజిక వర్గానికి చెందిన హనుమంతరాయ చౌదరికి అవకాశం ఇచ్చింది. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బీసీ సామాజిక వర్గానికి చెందిన తలారి రంగయ్య అవకాశం కల్పించగా, తెలుగుదేశం పార్టీ అమిలినేని సురేంద్రబాబు అవకాశం కల్పించింది.

ఇక్కడ గతంలో మంత్రిగా వ్యవహరించిన రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలుస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయన మరోసారి అక్కడ నిలిచి గెలుపొందుతారని ప్రచారం పెద్ద ఎత్తున ఉంది. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో ఇరు పార్టీలు బీసీ సామాజిక వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ బోయ సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులకు, వైయస్ఆర్సీపి బీసీ సామాజిక వర్గానికి చెందిన కాపు రామచంద్రారెడ్డికి అవకాశం కల్పించింది. దీనికి ప్రధానంగా ఇరువురు బీసీ సామాజిక వర్గాలకు చెందినప్పటికీ ప్రత్యేకత చాటుకుని గెలుపొందారు. ఈ ఏడాది వీరిలో వైఎస్ఆర్సిపి మెట్టు గోవిందరెడ్డికి ఉన్నత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించగా తెలుగుదేశం పార్టీ తరపున కాలవ శ్రీనివాసుల కు అవకాశం దక్కింది. టిడిపి తరపున దీపక్ రెడ్డి బరిలో నిరుస్తారని ప్రచారం సాగుతోంది. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఇరు పార్టీలు ఉన్నత సామాజిక వర్గానికి చెందిన టిడిపి తరపున జెసి దివాకర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కేతిరెడ్డి పెద్దారెడ్డిలకు అవకాశం కల్పించింది. ఈ నియోజకవర్గ పరిధిలో ఆయా బడుగు బలహీన సామాజిక వర్గాలు ఉన్నప్పటికీ వారికి అవకాశం కల్పించకుండా కేవలం బడుగులకు మాత్రమే గడిచిన 30 ఏళ్ల నుంచి వారికే టికెట్లను కేటాయిస్తున్నారు. తాడపత్రి నుంచి గతంలో జెసి దివాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా 30 ఏళ్ల పాటు పనిచేశారు. ఇక్కడ ఇతర సామాజిక వర్గాలు తమకి అధికారం దక్కదా అనే ప్రశ్న ప్రతి బడుగు బలహీన సామాజిక వర్గాలలో పెద్ద ఎత్తున నిలుస్తోంది. ఏళ్ల తరబడి ఉన్నత వర్గాలకు చెందిన వారికి తాము బానిసలుగా ఉండాలా అని వారు ప్రశ్నిస్తున్నారు.

ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో గత ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ తరఫున వై విశ్వేశ్వర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తరపున పయ్యావుల కేశవ్ బరిలో నిలవగా పయ్యావుల కేశవ విజయ దుందుభి మోగించారు. దీంతో అక్కడ కేవలం ఉన్నత సామాజిక వర్గాలే అధికారాన్ని బడుగు బలహీన వర్గాలను పూర్తిగా అణచివేస్తున్నారు. వీరిలో పయ్యావుల కేశవ్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వాడు కాగా, వై విశ్వేశ్వర్ రెడ్డి కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. ఈ నియోజకవర్గ పరిధిలో చేనేతలు ముస్లింలు కురుబ సామాజిక వర్గానికి చెందినవారు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి ఎలాంటి అవకాశాలను అందించకుండా బడుగులే అధికారాన్ని చేజిక్కించుకుంటున్నారు.

జిల్లాలోని ఏకైక ఎస్సీ రిజర్వ్ స్థానమైన సింగనమలలో గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జొన్నలగడ్డ పద్మావతి, తెలుగుదేశం పార్టీ తరపున బండారు శ్రావణిలు బరిలో నిలిచారు. 2024 ఎన్నికల్లో జొన్నలగడ్డ పద్మావతికి బదులుగా వీరాంజనే యులు కు అవకాశం కల్పించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఖరారు కావాల్సి ఉంది.

ఉన్నప్పటికీ ఆయా నియోజకవర్గాల పరిధిలో బడుగు బలహీన వర్గాల ఓటర్ల అత్యధిక శాతం ఉన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున బడుగు బలహీన వర్గాలకు చెందిన ఓటర్లు ఉండడంతో వారిని గాలమేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు రెండు ఎంపీ స్థానాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు పార్లమెంట్ స్థానాలలో అనంతపురం పార్లమెంటు స్థానాన్ని బోయ సామాజిక వర్గానికి చెందిన రంగయ్యకు, హిందూపురం పార్లమెంటు స్థానాన్ని కురుబ సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల మాధవ్ కు కేటాయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యధికంగా కురుబ బోయ సామాజిక వర్గాలు పెద్ద ఎత్తున ఉండడంతో ఆయా ప్రధాన సీట్లను వారికే కేటాయించారు.

గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంటును బీసీ సామాజిక వర్గానికి చెందిన నిమ్మల కిష్టప్పకు అందించగా అనంతపురం పార్లమెంటు స్థానాన్ని జెసి దివాకర్ రెడ్డి తనయుడైన చేసి పవన్ రెడ్డి కు అందజేశారు. దీంతోపాటు ఇటు వైఎస్ఆర్సిపి ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎమ్మెల్యే స్థానాలను అందించింది. వాటిలో పెనుగొండ బీసీ సామాజిక వర్గానికి చెందిన మాల గుండ్ల శంకర్ నారాయణ కు అదే విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉషశ్రీ కు అందజేశారు.

ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎస్సీ స్థానాలు ఉన్న నేపథ్యంలో సింగనమల స్థానాన్ని బలహీన వర్గాలకు చెందిన జొన్నలగడ్డ పద్మావతి కి, మడకశిర నియోజకవర్గానికి గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్న డాక్టర్ తిప్పేస్వామికి అవకాశం కల్పించారు. మరోపక్క వీరశైవ కులానికి చెందిన కాపు రామచంద్ర రెడ్డికి రాయదుర్గం నియోజకవర్గం కేటాయించి బీసీల పట్ల తనకున్న ఔన్నత్యాన్ని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారు. అదే తరహాలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం కూడా బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారికి టికెట్లను కేటాయించింది. ఇందులో భాగంగానే పెనుగొండ నియోజకవర్గానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన పార్థసారథి, గుంతకల్లు నియోజకవర్గం జితేంద్ర గౌడ్, రాయదుర్గం నియోజక వర్గం కాల్వ శ్రీనివాసుల ను నిర్ణయించిం ది. అయితే జిల్లాలో అనంతపురం పార్లమెంటు పరిధిలో ఆరు నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి ఒక పార్లమెంటు స్థానంతో కలిపి గెలుచుకుంది. అటు టిడిపి ఉరవకొండ మినహా ఎక్కడ కూడా ప్రభావితం చూపలేకపోయింది. అటు సత్యసాయి జిల్లాలోనూ అదే తీరున బోల్తా పడింది.

హిందూపురం పార్లమెంటు పరిధిలో ఒక ఎంపీ స్థానంతో పాటు ఆరు ఎమ్మెల్యే స్థానాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. టిడిపి హిందూ పురం ఎమ్మెల్యే తప్ప మిగతా స్థానాల్లో తన ప్రభావం చూపలేకపో యింది. దీంతోపాటు వైయస్సార్సీపి బీసీల పార్టీగా అవతరించేలా అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ చతురతతో బీసీలకు పెద్దపీట వేశామని ప్రజలలోకి తీసుకెళ్లి దానిని అమలు చేసిన ఘనత ఆ పార్టీకి దక్కింది. దీంతోపాటు రెండు పార్లమెంటు స్థానాల్లో కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను నిలపడంతో తన ప్రత్యేక మార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చూపించారు.

### బడుగు బలహీన వర్గాల వారికే సీట్లు

అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున రాజకీయ సమీకరణాలు మారుతున్న నేపథ్యంలో బడుగు బలహీన వర్గాలకే పట్టం కట్టేందుకు ఆయా రాజకీయ పార్టీలు తన పావులను కదుపుతున్నాయి. ఇందులో భాగంగానే ఇటు బీసీ అటు మైనార్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులను నిలిపేందుకు పెద్ద ఎత్తున చర్చలను కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఆయా స్థానాలలో బలమైన నాయకుడి కంటే ఆయా సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులను ప్రత్యేక చొరవతో పరిశీలనలో ఉన్న పేర్లను నిర్దేశిస్తున్నారు. ఇందులో భాగంగానే తొలి స్థానంలో బోయ సామాజిక వర్గానికి చెందిన బోయ గిరిజమ్మ పేరు తోలుత ఎంపీ స్థానం కోసం పరిశీలించారు. తర్వాతి స్థానంలో కిష్టప్ప రాగే పరశురాం కోటి సూర్య ప్రకాష్ బాబు తదితర వారి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరంతా పార్లమెంటు స్థానానికి వెళ్తారని పెద్ద ఎత్తున ప్రచారం కూడా సాగింది. ఎమ్మెల్యే స్థానాలకు సంబంధించి పామిడి వీరాంజనేయులు గుంతకల్లు నియోజకవర్గం లో ఆయన లేకపోతే ఆయన కుమార్తె లిఖిత పేర్లను పరిశీలనలో ఉంచారు. వీరిద్దరితోపాటు అదే సామాజిక వర్గానికి చెందిన గాది లింగేశ్వర బాబు చిన్న బాబు పేర్లను పరిశీలిస్తున్నారు. దీనికోసం వారు పెద్ద ఎత్తున పావులను కూడా కదుపుతూ రాజకీయ సమీకరణాలను మూటగట్టుకుంటున్నారు. గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో వివిధ సామాజిక అంశాలను కూడా అవగాహనలో ఉంచుకొని కొత్త ముఖాలను కూడా తీసుకొచ్చేందుకు వైఎస్ఆర్సిపి ప్రయత్నిస్తోంది. ఇందుకు అనుగుణంగానే తెలుగుదేశం పార్టీ కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన జితేంద్ర గౌడ్ వెంకట శివుడు యాదవ్‌తో పాటు సుధాకర్ యాదవ్ పేర్లు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థులుగా బీకే పార్థసారథి కాలవ శ్రీనివాసులకు అవకాశం కల్పించిన వారు దానికి సుముఖత చూపకపోవడంతో ఆయా నియోజకవర్గాల పరిధిలో తామే పోటీ చేస్తామంటూ వారు ప్రకటించే వేసినట్లు దీంతో ఆయా నియోజకవర్గాలలో బీసీలను కాకుండా మరో కొత్త ముఖాలను ఉన్నత సామాజిక వర్గాలను నిలిపేందుకు తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తోంది.

దీంతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం సమన్వయకర్తగా ప్రస్తుత ఎంపీ రంగయ్య కు అవకాశం కల్పించింది.

దీంతోపాటు గతంలో అధిక శాతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే సీట్లను కేటాయించడంతో వైఎస్ఆర్సిపి ఈసారి బిసి మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులను నిలిపేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే ఆయా నియోజకవర్గాలకు బిసి సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థుల పేర్లను పరిశీలనలో ఉంచారు. దీంతోపాటు జిల్లాలో అభ్యర్థుల ఖరారు నేపథ్యంలో ఆయా సామాజిక వర్గాల వారినే ఎమ్మెల్యే సీట్లను అందించి వారిని గెలిపించే విధంగా చొరవ తీసుకోవాలని పెద్ద ఎత్తున అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

■ అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్



### రఘువీరా రెడ్డి



కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున బరిలో నిరుస్తారని పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఆయన ఈసారి ఎన్నికల బరిలో నిలుస్తారని గతంలో కళ్యాణదుర్గం నుంచే గెలుపొంది మంత్రిగా వ్యవహరించిన అనుభవంతో కళ్యాణదుర్గం నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వంటి అనేక కార్యక్రమాలతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రానున్న ఎన్నికల్లో ఆయన బరిలో నిలిస్తే అభ్యర్థులు ఎలా ఆయనను స్వీకరిస్తారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ఆయన కళ్యాణదుర్గం లోకల్ వ్యక్తిగా కూడా బాగా సుపరిచితుడు. కళ్యాణ్ దుర్గం పరిధిలో అధిక శాతం కర్ణాటక యాస భాష కొనసాగుతుంది. ఈయన అక్కడి వారితో కర్ణాటకలోనే సంభాషిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దీంతో ఆయన కుమారోసారి అవకాశం కల్పిస్తారా అనే అనుమానం వ్యక్తం అవుతుంది.

### పామిడి వీరాంజనేయులు



వైఎస్ఆర్సిపి తరఫున పెద్ద ఎత్తున వినిపిస్తున్న పేరు పోయే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో గతంలో జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించి బీసీలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. దీంతోపాటు ఏడీసీసీ బ్యాంకు చైర్మన్గా బ్యాంకు అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేకత చాటి బ్యాంక్ అభ్యున్నతికి పెద్ద ఎత్తున కృషి చేశారు. అయితే ఈయన పేరు పరిశీలనలో ఉన్నట్లు గుంతకల్లు నియోజకవర్గంతో పాటు కళ్యాణదుర్గం రాయదుర్గంలో కూడా ఈనాను పరిశీలనలో ఉంచినట్లు సమాచారం.

### రాగే పరుశురాం



మాజీ మేయర్ గా అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా రాగే పరుశురాంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీంతో ఆయనకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు ఆయన సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఆయా నియోజకవర్గాల పరిధిలో ఆయన పేరును పరిశీలనలో ఉంచారు. ఆయనకు నియోజకవర్గ పరిశీలకుడిగా నియమించడంతో ఆయన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

### లిఖిత



పామిడి వీరాంజనేయులు కుమార్తె అయిన ఈమె ప్రస్తుతం ఏడిసిసి బ్యాంకు చైర్మన్గా వ్యవహరిస్తున్నారు. ఉన్నత విద్యావంతురాలిగా అతిపిన్న వయసుకురాలైన ఏడీసీసీ బ్యాంకు చైర్మన్గా దేశంలోనే ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఆమెను గుంతకల్లు నియోజకవర్గం ప్రచారం కూడా సాగుతోంది. దీంతో ఆమె జిల్లా కేంద్రంతో పాటు ఆయా ప్రాంతాలలో నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

### కాపు రామచంద్రారెడ్డి



2009 నుంచి బిసి సామాజిక వర్గానికి చెందిన ఈయన ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. 2014లో ఓటమి పాలైన 2019 ఎన్నికల్లో పుంజుకుని రాష్ట్ర ప్రభుత్వ విప్ గా వ్యవహరించారు. బీసీలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ఆయన 2011లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్ఆర్సిపి తరఫున గెలుపొందారు. బీసీలలో ఆయన ప్రత్యేకంగా నిలిచారు.

### బోయ గిరిజమ్మ



ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా వ్యవహరిస్తున్నారు. ఈమె బోయ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకురాలిగా తనకంటూ పెద్ద ఎత్తున ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. అనంతపురం పార్లమెంటు పరిధిలో పెద్ద ఎత్తున తన రాజకీయ అనుభవంతో ఆయా సామాజిక వర్గాలతో కలిసి అనేక కార్యక్రమాలలో పాల్గొని వారి కుటుంబ సభ్యురాలిగా ఆమె గుర్తింపును తెచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఆమెకు పార్లమెంటు అభ్యర్థిగా ఖరారు చేస్తే పెద్ద ఎత్తున ఉపయోగ ఉంటుందని పార్టీ పరిశీలకులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు గత ఎన్నికల్లో ఆమె ప్రచారంలో కూడా ముందు ఉండడంతో ఈమె పేరు పరిశీలనలో ఉంచారు.

### కిష్టప్ప



తొలుత ఈయన పేరు హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా ఖరారు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. అనంతరం ఈయనకు రాప్తాడు సమన్వయకర్తగా నియమిస్తారని ప్రచారం కూడా సాగింది. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ ఆయనను ఎన్నికల బరి నుంచి తప్పించారా అనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాగా గతంలో జిల్లా జడ్జిగా కూడా వ్యవహరించారు. అయితే ఆయన కార్యక్రమాలను చేసుకుంటూ బీసీ కమిషన్ సభ్యుడిగా వ్యవహరించారు. రానున్న కాలంలో ఆయనకు ఆయా పార్లమెంటు పరిధిలో ఒక స్థానాన్ని కేటాయిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం కూడా సాగుతోంది.

### పూల నాగరాజు



గత తెలుగుదేశం ప్రభుత్వంలో రెండున్నర ఏళ్లపాటు జడ్పీ చైర్మన్గా వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కళ్యాణదుర్గం రాయదుర్గం నియోజకవర్గాలలో ఆయన పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ ఆయనకు గుంతకల్లు కర్నూలు జిల్లా పార్లమెంటు అభ్యర్థిగా ఖరారు చేసేందుకు సర్వేలను కొనసాగిస్తోంది. దీంతో బీసీలలో బలమైన నాయకుడిగా ఆయన సత్తా చాటుతున్నారు.

### కాల్వ శ్రీనివాసులు



తెలుగుదేశం పార్టీ ప్రస్తుత పోలిట్ బ్యూరో సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. బోయ సామాజిక వర్గానికి చెందిన ఆయన ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించారు. రాయదుర్గం నియోజకవర్గం లో బోయ సామాజిక వర్గ ఓట్లను ప్రభావితం చేయడంలో ఆయన విజయం సాధించారు. గత ఎన్నికల్లో స్వల్ప ఆదిత్యతో ఓడిపోయిన రానున్న ఎన్నికల్లో ఆయన తన సత్తా చాటుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఇటు తెలుగుదేశం పార్టీలో

### జితేంద్ర గౌడ్



గతంలో గుంతకల్లు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఆయనతోపాటు మరో ముగ్గురు పేర్లు ఆయా నియోజకవర్గాల పరిధిలో పరిశీలనలను ఉండడంతో ఆయనకు అవకాశం వస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఎమ్మెల్యేగా వ్యవహరించారు కాబట్టి ఈయనకు మరోసారి అవకాశం కల్పిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిన పరిస్థితి. ఆయనను కాదని మరొకరికి అవకాశం ఇస్తే టిడిపి శ్రేణులు వారికి తమ మద్దతు ఉండదు అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.

### వెంకట శివుడు యాదవ్



బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈయన గత కొన్నేళ్ల నుంచి గుంతకల్లు టికెట్ రేసులో ఉన్నారు. దీంతో ఆయనను రాష్ట్ర క్యాడర్లో సభ్యునిగా ఏర్పాటు చేయగా నియోజకవర్గ పరిధిలో అనేక కార్యక్రమాలను పార్టీ శ్రేణులను కలుపుకుంటూ పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేస్తున్నారు. ఈయనకు అవకాశం కల్పిస్తారా అనే అంశం ప్రశ్నార్థకంగా మారింది.

### సుధాకర్ యాదవ్



పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలిచారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పేరు పరిశీలనలో ఉందని కొన్ని టీవీ ఛానల్లో ఆయన పేరును పెద్ద ఎత్తున వినిపిస్తుండడంతో ఆయన వార్తల్లోకి ఎక్కారు. గతంలో గుత్తిలో ఎస్సైగా విధులు నిర్వహించే సమయంలో రాజకీయ అధికారుల వత్తిడి కారణంగా ఆ సామాజిక వర్గానికి చెందిన వారు ఆయన పేరును బలంగా వినిపించారు దీంతో ఆయన పేరు పరిశీలనలో ఉందని పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతోంది.

# క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తున్న వైసీపీ నాయకుల అహం

**-హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలి**

**-టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకుల అహం ఏపీలో క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని దెబ్బ తీస్తోందని, వైసీపీ నేతల ఒత్తిళ్లతో తెలుగుతేజాలు ఎన్నో పక్క రాష్ట్రాలకు వెళ్లి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారని సమావేశంలో పెనుకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ తనదైన శైలిలో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే క్రికెటర్ హనుమ విహారి వైసీపీ నేతల ఒత్తిళ్లకు బలి కావాల్సి వచ్చిందని, వైసీపీ నేత కుమారుడిని మందలించిన పాపానికి విహారిని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించేలా కుట్ర చేశారన్నారు. విహారీ తప్పేమి లేదని టీం సభ్యులు ఒకపైపు స్పష్టంగా చెప్పినా వైసీపీ నేతల వేధింపులు ఆగలేదని, విహారీని కెప్టన్ గా కొనసాగించాలని అశ్విన్ సహా అనేక మంది మద్దతుగా నిలిచారు.

వైసీపీ నేతలు రాజరెడ్డి రాజ్యాంగాన్ని క్రికెట్ లో కూడా అమలు చేస్తున్నారు. క్రీడలను క్రీడలుగా మాత్రమే చూడాలి. అప్పుడే అసలైన ఆణిముత్యాలు బయటకు వస్తాయి. ఆంధ్ర రంజీ క్రికెట్ టీం ఓ మంచి ఆటగాడిని వైసీపీ నేతల అహం కారణంగా కోల్పోయింది.

తనకు జరిగిన అన్యాయానికి మనస్తాపం చెందిన విహారీ ఇక పై తాను ఆంధ్ర టీం కు ఆడను అని ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.

ఒక వైపు ఆడుదాం ఆంధ్రా అంటూ, మరో వైపు క్రీడాకారులను అణగదొక్కుతోంది ఈ జగన్ ప్రభుత్వం. జగన్ రెడ్డి పాలనలో క్రీడా వ్యవస్థను నీరు కారుస్తున్నారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో చేసింది ఏమీ లేదన్నారు. దీనిపై యువతలో వ్యతిరేఖత ఎక్కువ అయ్యింది. రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఆడదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటం చేశారు. నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చారు. అందులోనూ అవినీతే, జగన్ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటుంది. క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠను దిగజార్చుతున్నది. మేటి క్రీడాకారులను పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తుంది. పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరు ద్యోగం పెంచారు. మేటి క్రీడాకారుడైన విహా రీని పొరుగు రాష్ట్రానికి వెళ్లే విధంగా అనుచితంగా వ్యవహరించింది జగన్ ప్రభుత్వమేనని, హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలని, తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పడాలని సవితమ్మ డిమాండ్ చేశారు.

# జాబ్ కార్డు ఉన్న కూలీలకు పనులు కల్పించాలి

**-ఎంపీడీవో జీఎన్ ఎస్ రెడ్డి**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ పనుల అనంతరం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడానికి ఏర్పా టు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీవో జిఎన్ఎస్ రెడ్డి సిబ్బం దికి సూచించారు. మంగళవారం ముది గుబ్బ పంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన ఫారం ఫండ్ పనులను, సాగు చేసిన పనులతోటలను ఆయన పరిశీలిం చారు. ఉపాధి పను లకు హాజరయ్యే ప్రతి కూలీకి ప్రతిరోజు దిన సరి వేతనం అందేలా పనులు చేపట్టాల న్నారు. రానున్న వేసవి దృష్ట్యా ఉదయం, సాయంకాలం వేళలో పనులు చేయించా లన్నారు. ప్రభుత్వం ముదిగుబ్బ మండ లాన్ని కరువు మండల గా ప్రకటించడంతో కూలీలకు అదనంగా 50 రోజుల పని దినా లు కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు అందాక ప్రతి కూలీకి 150 రోజుల పరిధిలో లభించేలా ప్రణాళికలు రూపొం దించుకోవాలన్నారు. పండ్ల తోటలు పెంపకం దారులను బిల్లులు, సౌకర్యాల గురించి లబ్ధిదారుల నుండి వివరాలు సేకరించారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పండ్ల తోటల పెంపకం పట్ల ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వేసవిలో కూలీలకు త్రాగునీరు, వైద్య సదుపాయం తదితర ప్రభుత్వం అందించే వసతులను ఏర్పాటు చేయాల న్నారు. అనంతరం ఉపాధి పనుల మాస్ట ర్లు, కూలీల హాజరు పట్టిలను పరిశీలిం చారు. ఈ కార్యక్ర మంలో టెక్నికల్ అసి స్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొ న్నారు.

# వైసీపీ పతనం ఖాయమైంది : టిడిపి

**-బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమ**

**ధర్మవరం మేజర్ న్యూస్.** ఈ ఐదేళ్ల కాలంలో వైసిపి ఆగడాలు దౌర్జన్యాలు భూ కబ్జాలు మితిమీరి పోయాయని వచ్చే ఎన్నికలలో వైసిపి పతనం ఖాయమైందని టిడిపి నేతలు పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటో వార్డు లో గల గుడ్ షెడ్ కొట్టాల నందు బాబు షూరిటీ పోసెట్టి గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటి సభ్యుడు పొందే ఆర్థిక వనరులు వివరిస్తూ టిడిపి ఆదరించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి సామాన్య మానవుడు లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదపడతాదన్నారు. అదేవిధంగా వైసీపీ పాలలో రాష్ట్రాన్ని పూర్తిగా తాకట్టు పెట్టి వైఎస్ జగన్ అప్పుల పాలు చేశారన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యవసర సరుకులతో పాటు కరెంటు తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడు జీవించలేని స్థితికి చేరారు అన్నారు. అధికారంలే రాకమునుకు వైఎస్ జగన్ ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత దోచుకోవడమే పరమావధిగా పెట్టుకున్నారన్నారు. ఐదేళ్ల కాలంలో ఒక యధాది కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు కానీ సాక్షి క్యాలెండర్ మాత్రం ప్రతి ఏటా వదులుతున్నారన్నారు. ఉద్యోగాలు లేక ఎందరు నిరుద్యోగులుగా మారి ఇబ్బందులు పడే పరిస్థితి ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, అత్తర్ రహీం భాష, షీలా మోహన్ మూర్తి, శ్రీరాములు, మారుతి స్వామి పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రత్యేక శిబిరంలో 5వ రోజులో భాగంగా శిరగం వాండ్లపల్లి గ్రామంలో ఎయిడ్స్ పై అవగహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎయిడ్స్‌కు మందు లేదు నివారణ ఒకటే మార్గం అని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, ఎయిడ్స్ రోగి పట్ల వివక్ష చూపకుండా ఉండాలని కాలేజీ ప్రిన్సిపల్ భక్తవత్సలం, ఎన్ఎస్ఎస్ పి బాలమోహన్, అధ్యాపక బృందం జునిద్ బాషా, రఘునాథరెడ్డి తదితరులు వివరించడం జరిగింది.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యం

**-శుద్ధకుంటపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ.**



**రామగిరి మేజర్ న్యూస్:** బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామగిరి మండలంలోని శుద్ధకుంటపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలంలోని తెదేప నాయకులు హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్దిరంగయ్య టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ప్రతి ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. అలాగే గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని కావున ప్రతి ఒక్కరూ టిడిపి విజయానికి కృషి చేయాలని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదాపురం శంకర్ ఈడిగ ఈశ్వరయ్య , కుమార్ నాయక్, రమ్య నాయక్, తిరుపాల్ నాయక్, లింబు నాయక్, రాజు నాయక్, హక్కులప్ప, ఆనంద్, రఘురాములు తదితర మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి

**-టిడిపి హిందూపురం పార్లమెంటు మహిళా కార్యదర్శి కత్తుల సునీత**



**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే తెలుపు తుంది గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి చెందు తుందని హిందూపురం నియోజక వర్గ మహిళా కార్యదర్శి కత్తుల సునీత పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 18 వార్డులో నీ గాంధీనగర్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబా బు నాయుడు పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరు వినూత్న పథకాలు వాటి వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కత్తుల సునీత మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల శంఖారావం చంద్రబాబు గారు భవిష్యత్తు గ్యారంటీ 6 పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సూపర్ సిక్స్ పథకాలు బాండు రూపంలో ఇచ్చి వాళ్ళకి ఎంత అమౌంట్ వచ్చినది రిజిస్టర్ చేసి ఇస్తున్నామన్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో18 వ వార్డు ఇంచార్జ్ కత్తుల బాబ్జి, మైనారిటీ షేక్ హుస్సేన్ మరియు బూత్ కన్వీనర్లు సూర్యనారాయణ, పూజారి నిర్మల, షేక్ రేష్మ, పూజారి నాగరాజు, జయకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అస్టిన్ తెలుగు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పరమేశ్వర్ రెడ్డి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఆస్తిన్ తెలుగు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పరమేశ్వర్ రెడ్డి ఎంపిక కావడం జరిగిందని ధర్మవరం ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయ చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ సూర్య ప్రకాష్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మీయ ట్రస్టు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కదిరి తాలూకా తలుపుల మండలం నంగివాండ్లపల్లి గ్రామానికి చెందిన పరమేశ్వర్ రెడ్డి నంగి అమెరికాలోని ఆస్టిన్ నగరంలో అధ్యక్షులుగా ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ అభినందన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. మన రాష్ట్రం మన జిల్లాకు చెందిన పరమేశ్వర్ రెడ్డి నంగి అమెరికాలో తెలుగు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపికై తెలుగువారి ఖ్యాతిని పెంచడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని వారు తెలిపారు.

## జల్ జీవన్ మిషన్ గ్రామ సంఘాల సభ్యులకు అవగాహన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దీపికా రెడ్డి ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ పై మండలంలోని గ్రామ సంఘాల కమిటీ సభ్యులతో సమా వేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి నాణ్యమైన మంచినీటిని అందించండి మిద్దం కాంట్రాక్టు పనుల నిర్వహణపై ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ చేయాల్సిన పనులు గురించి సమావేశంలో పాల్గొన్న వారికి వివరించారు. 30 వర్క్స్ కాంటాక్ట్ పద్ధతిలో చేయడం జరుగుతుందని 12 వర్క్స్ జగనన్న హౌసింగ్ కాలనీలలో నూతనంగా తాగునీటి పైప్లైన్ ద్వారా ప్రతి ఇంటికి కొలాయి ద్వా రా మంచి నీటి సదు పాయం కల్పించడం జరుగుతుం దన్నారు. జల సంఘాల సభ్యులకు తీర్మానాలు కొలతలు ఎస్బిఐ అకౌంట్ నిర్వహణ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వహణ ప్రత్యేకంగా అవగాహన కల్పిం చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచా యతీలో తాగునీటికి సంబంధించిన పనులు లాభా పాక్ష లేకుండా సకాలం లో నాణ్యముగా పనులు చేయుటలో సీఈఓ సారథ్యంలో మహిళా సంఘ సభ్య లు భాగస్వామ్యంతో గ్రామ సంఘాల కాంటా క్ట్ పద్ధతిలో పనులు జరిగిందన్నారు. ఆవేశంలో జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ, ఏపీఎం రమ ణప్ప, జల సంఘాల కమిటీ సభ్యులు, విఓఏలు పాల్గొన్నారు.

## మారెమ్మ తల్లి.. ఆశీర్వదించి అందలమెక్కించమ్మ

**– తప్పెట వాయించి ఆకట్టుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్**



మడకశిర మేజర్ న్యూస్ : సామాజికంగా సాంప్రదాయ బద్ధంగా మారెమ్మ దేవస్థాన ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు సునిల్ కుమార్ లయ బద్ధంగా తప్పేట వాయించి భక్తులను ఉర్రుతలూగించారు. మంగళవారం మడకశిర మండలపరిధిలోని ఉప్పార్లపల్లి గ్రామంలో గ్రామ దేవత మారెమ్మ తల్లి దేవస్థాన ప్రతిష్టాపన కార్యక్రమం అశేష భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా నయానందకరంగా జరిగింది. ఈ ప్రతిష్టాపన కార్యక్రమమహొత్సవంలో డాక్టరు సూనిల్ కుమార్ పాల్గోనగా ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వంచగా ఈ బారి ఎన్నికల కదనంలో విజయం వరించాలని తలుస్తూ ఆశీర్వ దించి అందల మెక్కించమ్మా అంటు మెక్కుబడి తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా దైవ ప్రతిష్టాపన కార్యక్రమంకు సునిల్ వస్తుండగా పలువురు తప్పేట కళాకారులు స్వాగతించగా శ్రవణానందరంగా, వినవస్తుండడంతోమంత్రము గ్దుడైన డాక్టరు సునిల్ తప్పేట అందుకొని కళాకరులతో సమానంగా లయబద్ధం గా తప్పేట వాయించి అందరిని ఆకట్టుకొన్నారు. ఈయన వెంట మాజీ ఎంపిపి అశ్వత్థ రామప్ప, నర్సేగౌడు, మాజీ మండల కన్వీనర్ రామాంజి నేయులు పాల్గొన్నారు.

## మడకశిర గ్రామీణ సీఐగా బాధ్యతలు చేపట్టిన రాజ్‌కుమార్



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర ప్రాంత గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారిగా మంగళవారం అధికారికంగా రాజ్ కుమా ర్ సర్కిల్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా స ర్కిల్ కార్యాలయంలోఆయన ను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ లేకుండా పనిచేస్తాని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారించి అరికట్టడానికి సహక రించాలన్నారు. దీంతో పాటు మట్కా, గుట్కా, పేకాట, ఇసుక, మద్యం అక్రమ రవాణాకు సంబంధిం చి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు.

### హసనాపురం చంటి ఇంటికి..

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి

తనకల్లు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరుయాత్ర కార్యక్రమాన్ని కొనసాగి స్తున్నారు. యాత్రలో భాగంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మండలంలోని ముల్లోళ్లపల్లి గ్రామం లోని జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు హసనా పురం చంటి ఇంటికి వెళ్లారు. విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ.. పుష్పగుచ్చం అందజేసి దృశ్యాలువ కప్పి సన్మా నించారు. కార్యక్రమం లో హసనాపురం చంటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వైసిపి పాలనకు స్వస్తి పలకండి : మాజీ మంత్రి పల్లె

**– వైసీపీని వీడి 50 కుటుంబాలు టిడిపిలో చేరిక**



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : వైసిపి పాలనకు స్వస్తి పలికి తెలుగుదేశం పార్టీకి, ఆదరించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొ న్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారం లోకి వస్తే రాష్ట్రము అభివృద్ధి కాకపోగా అప్పుల్లో కూరుకు పోతుందన్నారు. ప్రజ లు చంద్రబాబు నా యుడుకు అధికార మిస్తే రాష్ట్రము అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆయ న పేర్కొన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో అన్ని టిపై ధరలు పెంచి ప్రజ లు నెత్తిన భారం వేస్తున్నారని ప్రజల భారం తగ్గాలంటే ప్రభుత్వాన్ని మార్చాలని కోరారు. ఈ రాష్ట్ర యువత భవిష్యత్తు బాగుండా లంటే అధినేత చంద్ర బాబు తోనే సాధ్య మన్నారు. రాబోవు రోజుల్లో తెదేపాకు పట్టం కట్టాలని ఆయన కోరారు. అంతకు ముం దు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఇనగలూరు, గొల్లపల్లి గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలు వైసిపి నీ వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వీరికి పల్లె తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. మీకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని గెలిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ, నియోజక వర్గ పరిశీలకులు బచ్చల పుల్లయ్య, పార్థసారధి రెడ్డి, కన్వీ నర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, రామానాయుడు, సుధాకర, రాజారెడ్డి, నిజాం వలి. మహ బూబ్ బాషా. గంటా శ్రీనివాసులు, సాంబ శివారెడ్డి, సిద్ధ సూరి, చంద్ర, మస్తానమ్మ, అఖిల, భాగ్యమ్మ, తో పాటు నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరిన ఆయా గ్రామా లకు చెందిన వారు ఉన్నారు.

# 10న గిరిజన జనగర్జన సభను జయప్రదం చేయండి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సిఎం జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని గిరిజనుల సంక్షేమ రారాజు అని వైసీపీ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ డుంగావత్ రమేష్ నాయక్ అన్నారు. మంగళవారం పుట్టపర్తిలో ఆయన ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గిరిజన ముఖ్య నాయకుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. గిరిజనులు ఐక్యతతో ఉండి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలనే ఉద్దేశ్యంతో మార్చి10న వైసీపీ గిరిజన జన గర్జన సభ పుట్టపర్తిలో నిర్వహిస్తామనీ తీర్మానించారు. ఈ సభకు గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డుంగావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలోని 7 ఎమ్మెల్యే స్థానాలు, 1 ఎంపీ అభ్యర్థిని గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి సీఎం చేయటం మన బాధ్యతన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి గిరిజనులకు ఒక గుర్తింపును తీసుక వచ్చారన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు జెడ్పి పదవులు టీటీడీ లో పదవులను జడ్పిటిసిలు, సర్పంచులు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఇదేకాకుండా మైదానప్రాంతంలో ఉండే గిరిజనులు కూడా సీఎం గుర్తించి వారికి శాసనసభ, పార్లమెంటు సభల్లో గుర్తింపు వచ్చేలా చూడాలని రమేష్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ ఎంపీపీ ఆంజనేయులు నాయక్, ఎస్టి రాష్ట్ర అధికార ప్రతినిధి కుల్లాయప్ప నాయక్, గోరంట్ల జెడ్పిటీసీ పాలె జయరామ్ నాయక్, గోరంట్ల సర్పంచ్ నాగేనాయక్, శ్రీసత్యసాయి జిల్లాఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ లక్ష్మానాయక్, జిల్లాఎస్టీ సెల్ ప్రెసిడెంట్ తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దొన్నికోటలో ఎమ్మెల్యే సతీమణి అపర్ణరెడ్డి ఇంటింటా ప్రచారం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్ని కోట పంచాయతీలోని గూడమేకల పల్లి, చెర్లోపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి శ్రీధర్ రెడ్డి ఇప్పటికీ ఎంతో అభివృద్ధి చేశారని ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఉందని మరోమారు ఎమ్మె ల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. రానున్న ఎన్నికలు పుట్టపర్తి అభివృద్ధికి ఎంతో కీలకమని ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులతో పాటు మహిళా నాయకు రాళ్ళు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో కర్ణాటకవాసి మృతి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో మంగళవారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రం కర్ణాటక రాష్ట్రం యాదగిరి కి చెందిన యాదగిరికి చెందిన సురేష్ (33) పుట్టపర్తి పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్లో ఆర్టీసీ బస్టాండ్ లో మృతి డిపో మేనేజర్ ఇనాయ తుల్లా పుట్టపర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేహాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు అతని వద్ద గల సెల్ఫోన్ ఇతర గుర్తింపు కార్డుల ఆధారంగా కర్ణాటక వాసిగా గుర్తించారు గుర్తించారు. అనంతరం బంధువులకు బంధువులకు సమాచారం అందించారు సమాచారం అందించారు. మృతుడు చికిత్స నిమిత్తం రెండు రోజుల క్రితం పుట్టపర్తికి వచ్చాడని మృతుడిని తన స్వగ్రామానికి తీసుకెళ్తామని బంధువులు పోలీసులకు తెలిపారు.



## నిరుపేదలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష!



అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇంటి వద్దకే ఆరోగ్యం అందించా లని ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిం దని మండల వైద్యాధికారిణి అపర్ణ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధి లోని తుమ్మల గ్రామ సచివాలయంలో జగ నన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారిణి అపర్ణ మాట్లాడుతూ నిరుపేదలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సాధ్యమవుతుందన్నారు. వివిధ వ్యాధులతో బాధపడు తున్న వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వ హించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

కొట్టువారిపల్లి సెక్టార్ పరిధిలోని ఐసిడిఎస్ కార్యకర్తలు తుమ్మల గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం సందర్భంగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పౌష్టికాహారం సంబంధించిన స్టాల్స్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిహె చ్ఓ బాబా ఫక్రుద్దీన్, వైద్య సిబ్బంది, అంగ న్వాడి ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొల్లాపురి మహాలక్ష్మి పూజలు



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని రత్నగిరి గ్రామంలో వెలసిన పురాతన కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారి మూలవిరాట్ కు మంగళవారం వివిధ రకాల రంగు రంగుల పూలతో అర్చకులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయంలో శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి అమ్మ వారికీ భక్తులు ప్రత్యేక పూజలు చేయించి మహా మంగళారతి చేయించారు. పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థం ప్రసాదాలు అందించారు. ఆంధ్ర సమీపంలోని కర్ణాటక భక్తులు పూజలో పాల్గొని అర్చకులచే ప్రత్యేక పూజలు చేయించారు.

# పోలింగ్ బూత్‌లు ఓటర్లకు అనుకూలంగా ఉండాలి : కలెక్టర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజక వర్గంలోని ప్రతి పోలింగ్ బూత్ కేంద్రాలలో ఓటర్లకు అనుకూలంగా ఉండే విధంగా అధికారులు, సిబ్బంది తగిన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మారంలోని పలు పోలింగ్ బూత్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులోని ఎన్నికల సామాగ్రి గోడౌన్ కూడా వారు పరిశీలించి, పలు సూచనలను, సలహాలను అధికారు లకు తెలియ జేశారు. అనంతరం పట్టణంలోని శాంతినగర్, గూడ్ సెట్ కొట్టాల, సంజయ్ నగర్ లోని పోలింగ్ బూత్ కేంద్రాలను వారు పరిశీలిం చారు. ఆ కేంద్రాలలో వసతులు ఎలా ఉన్నాయి? ఓటరుకు తగిన సదుపాయాలు ఉన్నాయా, లేదా అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ఓటరు తన ఓటు హక్కును వినియోగిం చుకునే విధంగా ముందస్తు చర్యలను చేపట్టాలని, ఓటింగ్ జాబితా ప్రకారం అందరికీ వారి వారి ప్రాం తాలలో అనుకూలంగా పోలింగ్ బూతులు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. డబల్ ఓట్లు, మృతిచెందిన వారి ఓట్లు, బోగస్ ఓట్లను ఎప్పటికప్పుడు సూపర్వైజర్ల ద్వారా విచారణ చేయించి, వాటిని వెంటనే తొలగించి పారదర్శకత్వం కూడిన ఓటరు జాబితాను తయారు చేసేలా అందరూ సిద్ధం గా ఉండాలని తెలిపారు. ఓటు నమోదు చేసే విష యంలో అర్హత గల వారికి ఓటును కల్పించడంలో గాని నిర్లక్ష్యం వహించిన ఎడల సంబంధిత అధికారు లతో పాటు బిఎల్ఓ లపై కూడా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, కమిషనర్ రామ్కుమార్, ఇన్చార్జ్ ఎమ్మార్వో ఈశ్వరయ్య, డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, వీఆర్వో యోగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

## – సబ్ స్టేషన్‌ను ముట్టడించిన మాజీ మంత్రి పల్లె, రైతులు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోనీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్ట డించారు. మాజీ మంత్రి పల్లె మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యంతోనే విద్యుత్తు కోతలు అధికం అయ్యాయన్నారు. నిరం తరం పగటి పూట రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవ న్నారు. చంద్రబాబు నాయుడు దూర దృష్టి తో రాష్ట్రంలో మిగులు విద్యుత్ సరఫరా ఉం డడం వల్ల రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, నాణ్యమైన విద్యుత్ సరఫరా రైతులకు ఇవ్వడం జరిగింద న్నారు. సైకో జగన్ పాలనలో రాష్ట్రంలో విద్యుత్ కోతలు అధి కం అయ్యాయన్నారు. ఎక్కడ చూసినా విద్యుత్ కోతలతో ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలు, వరి, వేరుశనగ, కూరగాయల పంటలు తీవ్రంగా ఎండిపోతున్నాయ న్నారు. రాష్ట్రంలో ఏ రైతు కూడా సంతోషంగా లేదన్నారు. సైకో జగన్ పాలనకు స్వస్తి పలకా లని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు నిరంతరం పగటి పూట 9గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కనెక్షన్లు, ట్రాన్స్ పార్మ ర్లు తక్షణం మంజూరు చేయాలని కోరుతూ ట్రాన్స్ కో ఏడీఈ ఓబు లేసు, ఏఈ రామసురా రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , నియోజకవర్గ పరేశీలకుడు పార్థ సారధి రెడ్డి ,టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, టీడీపీ నాయకులు మాజీ ఎంపిటిసి రామానా యుడు, పీట్ల సుధాకర్, అంజనప్ప, నిజాం, ఓబుల్ రెడ్డి, సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, తుమ్మల మహ బూబ్ బాషా, మాజీ కన్వీనర్ రాజారెడ్డి , కొండే ఈశ్వరయ్య , కంచి సురేష్ ,అరీఫ్ , రమణ రెడ్డి , నాగరాజు , ఇర్షద్, ఈశ్వర య్య, శ్రీనివాసులు, వల్లపు సోమశేఖర్, మాజీ ఎంపిపి ఉంట్ల బ్రహ్మానంద రెడ్డి ప్రేమా నంద రెడ్డి, పొగాకు జాకీర్, గిరి, షాన వాజ్ ,జయచంద్ర రెడ్డి , ఎద్దుల నరసింహ రెడ్డి , నాగిరెడ్డి, అంజినరెడ్డి, గంటా శ్రీనివాస్, నారపరెడ్డి , సాదీ నాగరాజు, రంగారెడ్డి ,మస్తానమ్మ, అఖిల , భాగ్యమ్మ,సాలెమ్మ, జ్యోతి , పాపమ్మ, ఆంజనేయులు, పాల్గొన్నారు.





## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ఫ్ ఫార్మాస్యూటికల్ సన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 ప్రత్యేక శిబిరం మంగళవారం ఐదవ రోజు అల్బెండ జోల్ మాత్రలు ప్రధాన ఆరోగ్య కేంద్రం సహకారంతో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లులకు, ఆకుతోటపల్లి గ్రామస్థులకు మంగళవారం పంపిణీ చేశారు. శ్రీ కృష్ణ దేవరాయ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ పి. సోమశేఖర్ , ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్యసౌమ్య, 70 మంది వాలం టీర్లు పాల్గొన్నారు. ఆల్బెండజోల్ అనేది యాంటిపారాసిటిక్ ఔషధం, ఇది పరాన్నజీవి పురుగుల యొక్క ముట్టడి వలన సంభవించే అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. ఈ ఔషధం ఆంథెల్మినిక్స్ యొక్క సమూహంలోకి వస్తుంది, ఇది పరాన్నజీవుల పురుగులను విస్మయ పరుస్తుంది లేదా హెూస్ట్ శరీరానికి చెడ్డ నష్టం కలిగించకుండా వాటిని చంపివేస్తుందన్నారు.ఈ కార్యక్రమం నులిపురుగులను సంహరిం చి ప్రజలను సురక్షితంగా ఉంచడానికి సహాయపడుతుం దని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించండి

## – పోలీసు శాఖలో హెూంగార్డ్స్ సేవలు అభినందనీయం.. – రాయలసీమ రీజనల్ హెూంగార్డ్స్ కమాండెంట్ యం, మహేష్ కుమార్

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : పుటపర్తి సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డ్స్ ను, విజిటింగ్, పరేడ్ ఇన్స్పెక్షన్, వెల్ఫేర్ మీటింగ్ మంగళవారం పరేడ్ మైదానం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో కమాండెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని హెూంగార్డ్స్ కు పిలుపునిచ్చారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికీ సర్టిఫికేట్ ఇచ్చి ప్రోస్తాహించారు.మెరిట్ స్కాలర్షిప్ అర్హులైన అందరు హెూం గార్డ్స్ ఉపయోగించుకోవలసినధిగా సూచించారు. మెడికల్ బిల్స్ ను ప్రతి ఒక్క హెూం గార్డ్ అవసరమైనపుడు అప్లై చేసుకోవలసినధిగా సూచించారు. హెూంగార్డ్స్ ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు.





ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని పలు మెళకువలు సూచించారు. డ్రిల్ , కవాతు, ప్రముఖుల బందోబస్తు, ట్రాపిక్ తదితర విధులు మరింత సమర్ధవంతంగా ఎలా నిర్వహించవ చ్చో దిశానిర్దేశం చేశారు. రాబోవు ఎన్నికలలో విధినిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు సలహాలు, గతంలో జరిగిన కొన్ని సంఘటనలు హెూంగార్డ్స్ కు తెలిపారు. హెూం గార్డ్స్ సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని కమాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ పి విజయ కుమార్ , ఏ.ఆర్. రిజర్వ్ ఇన్స్పెక్టర్. ఏం. చంద్ర శేఖర్, శ్రీరాములు సబ్ డివిజన్ హెూంగార్డ్స్ ఇంచార్జీ. హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎస్ఐ

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చినగానిపల్లి, ఆకుల వారిపల్లి, లోకోజిపల్లి, పూలకుంట్లపల్లి, తుమ్మల, మలక వారి పల్లి దిగుతాండ, కొట్టు వారిపల్లి తదితర గ్రామాల్లో ఉన్న పోలిం గ్ బూతులను మంగళ వారం ఎస్సై మక్బూల్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలో ఉన్న అన్ని పోలింగ్ బూతు లను పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వివరాలు ను పై అధి కారులకు నివేదికలు పంపుతమన్నారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్ర మాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కర్ణాటక మద్యం,గుట్కా తది తర వాటిని అక్రమంగా రవాణా చేస్తే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ఎవరైనా అలజడలు సృష్టిస్తే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసు కుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, చంద్రహాస్, రత్నాకర్, భార్గవ్,తదితరులు పాల్గొన్నారు.



# సమాజ మార్పు యువతతోనే సాధ్యం

## – రాష్ట్ర యువజన అధికారి రమావత్ సైదా



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సమాజ మార్పు యువతతోనే సాధ్యమని రాష్ట్ర యువజన అధికారి రమావత్ సైదా పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో పాపంపేటలో జరుగుతున్న ప్రత్యేక శిబిరానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యువత తన ప్రతిభను,సామర్థ్యాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొదించుకోడానికి ఎన్ఎస్ఎస్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కేవలం ఉన్నత విద్యలో అభ్యసనం మాత్రమే సరిపోదన్నారు. సామాజిక వికాసం రావాలంటే ప్రజలతో నేరుగా సంప్రదించాలని సూచించారు. ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మురళీధర్ రావు మాట్లాడుతూ సామాజిక సమస్యలను అధ్యయనం చేయడానికి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఇలాంటి శిభిరాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో " ఆర్థిక అక్షరాస్యతపై" కెనరా బ్యాంకు కౌన్సిలర్ భ్రమరాంబ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో శ్రీనివాసులు, ఎస్కేయూ అధికారి ఆదినారాయణరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# 28న మడకశిరకు రానున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

## – కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ ఇంచార్జ్ చంద్రశేఖర్

మడకశిర మేజర్ న్యూస్ : ఈనెల 28 న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మడకశరకు రానున్నట్లు కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ ఇంచార్జ బుళ్ళసముద్రం చంద్రశేఖర్ తెలిపారు. ప్రధానంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 16 విడత కిసాన్ సన్మాననిది నిధులను ఫిబ్రవరి 28న మహారాష్ట్ర పరిధిలోని యావత్మల్ జిల్లా కేంద్రంలో అన్నదాతలను ఆదుకోవడంలో భాగంగా ఎనిమిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో 18 వేల కోట్ల రూపాయలను జమచేయను రన్నారు. ఈ నేపథ్యంలోనే పట్టణంలోని పెనుగొండ రోడ్డులో వుంటున్న సుకన్య ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , రైల్వే పిఎస్‌సి బోర్డు సభ్యులు తలుపుల గంగాధర్ పాల్గొనబోతు న్నారని , నియోజక వర్గం వ్యాప్తంగా వుంటున్న పార్టీ శ్రేణులు, పార్టీ అనుబంద సంఘాల నేతలు, కార్యకర్తలు అధిఖ సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉండవల్లి నివాసంలో చంద్రబాబుతో సామకోటి భేటీ

## – పార్టీ కోసం కృషి చేస్తున్న సామకోటిని అభినందించిన టిడిపి అధినేత

## – రాబోయే రోజుల్లో తగిన గుర్తింపు వచ్చే విధంగా చంద్రబాబు భరోసా

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : విజయవాడ ఉండవల్లి నివాసంలో అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల కోసం పోరాడుతూ పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య చిత్రపటాన్ని బహుకరిం చిన శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా మంగళవారం ఉండవల్లి నివాసంలో పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ... గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి ఐదు రూపాయలకి పేద ప్రజలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూత వేయడం పై, మూతపడ్డ అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 21వ రోజు పునః ప్రారంభించి చంద్రన్న ఆశయం కోసం ప్రతి పేదవాని ఆకలి తీరుస్తున్నామని అనంతరం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని అలాగే రా కదలిరా"తెలుగుదేశం పిలు స్తోంది రా అనే కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలంటే మళ్లీ చంద్రన్న రావాలని,రాతియుగం వైపు వెళ్తారా?.. స్వర్ణయుగం కోసం నాతో వస్తారా అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నామని అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చాలా దగ్గరయ్యామని చంద్రబాబుకి తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు అందుకుగాను బాబు స్పందిస్తూ కష్ట కాలాలలో పార్టీ అభివృద్ధికి కష్టపడే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని,మీరు చేస్తున్నట్టు కార్యక్రమాలు ప్రజల వద్దకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మీకు తగిన గుర్తింపు వచ్చే విధంగా మేము భరోసాని కల్పిస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గురించి ఆలోచించే నాయకుడు కందికుంట

## – వచ్చే ఎన్నికల్లో భారి మెజార్టితో గెలిపించండి

## – ప్రచార కార్యక్రమంలో కందికుంట యశోదాదేవి



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ ప్రజల గురించి వారి సమస్యల పట్ల స్పందించే నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ అని, త్వరలో జరిగే ఎన్నికల్లో కందికుంట వెంకట ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కందికుంట యశోద దేవి కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు కదిరి పట్టణంలోని 18వ వార్డులో కందికుంట యశోదాదేవి నిర్వహించారు. ను ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమ స్యలను తెలుసు కుంటూ.. వచ్చే ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తు ఓటు వేసి కంది కుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలు గుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ హామీలు అమలు చే యడం జరుగుతుం దని తెలియజేశారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సూపర్ 6 హామీలను ప్రకటిం చడం జరిగిందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, పారుక్, అస్లాం భాష, ఇర్ఫాన్, ఇస్మాయిల్, తాజ్మహల్ , అస్లాం, బాబ్జాన్, జబ్బా ర్, ఖాదర్ బాబా, పీరా, ఐ టి డి పి నియోజకవర్గ ఇన్చార్జ్ జే. ఎస్. మన్సూర్, జూనైద్ పవన్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కౌన్సిలర్ సావిత్రమ్మ ,పీట్ల రమణమ్మ, గంగ రత్నమ్మ, ఉమాదేవి, పరిమళమ్మ , రవణమ్మ పాల్గొన్నారు.

# ముస్లిం, మైనార్టీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ముస్లిం, మైనార్టీల సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసి అన్యాయం చేసిందని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 39వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 18వ డివిజన్ గుల్జారీ పేట నందు మహిళలతో మాటమంతి కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక మహిళలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలకు జగన్ మోహన్ రెడ్డి అపద్దపు హామీలను ఇచ్చి మోసగించాడని.. ఒక్క ఛాన్స్ అంటూ ముస్లింలపై ప్రత్యేక అభిమానం ఉన్నట్లు నటించి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ముస్లిం మైనారిటీలకు తీరని అన్యాయం చేశారని ముస్లింల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని దుల్హన్ పథకంతో మొదలుకొని రంజాన్ తోఫా, విదేశీ విద్య, తత్కాల్, దుకాణ్ మకాన్, ఇస్లామిక్ బ్యాంకు పథకాలకు వైసీపీ మంగళం పాడిందని ఇమామ్ మౌజాన్లకు అందజేసే గౌరవ వేతనం 15వేల రూపాయలు గృహాల మంజూరు మసీదుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదని, ప్రతి నియోజకవర్గానికి షాదీ ఖానా హామీ మరిచారని హజ్ యాత్రకు ఆర్థిక సహాయం కరువైందని ముస్లింలకు సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని చెప్పిన పథకాలు ఏమి అమలు చేయక జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతూ ముస్లింలను మోసం చేశాడని అంటూ.. ఈసారి కచ్చితంగా ముస్లిం మైనారిటీలు జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేయాలని తప్పకుండా మీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, టీడీపీ 18వ వార్డు ఇంచార్జీ ముస్తఖాన్ ,వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరు ద్యోగ సమస్యను పరిష్కరించడంలోనూ, యువత ఉపాధి కల్ప నలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని మంగళ వారం మండల కేంద్రం లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొల్లాయప్ప ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా స్థాయి సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి అధికారం పొందిన ప్రధాని నరేంద్ర మోడీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా మన్న జగన్మోహన్ రెడ్డి అధికారం పొందాక వాటి సంగతి మరిచా రని, నిరుద్యోగ ఉపాధి కల్పనకు ఎటువంటి చర్యలు చేపట్టక నిరు ద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ సంస్థలలో ఖాళీ అవుతున్న ఉద్యో గాలను భర్తీ చేయ కపోగా, ప్రభుత్వ రంగ సంస్థలను బడా ప్రై వేట్ కార్పొరేట్ సంస్థల పరం చేస్తున్నార న్నారు. ప్రభుత్వ ఉద్యో గాలు, ప్రైవేటు రంగం లో ఉద్యోగాలు లభించక నిరుద్యో గులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నా రన్నారు. వివిధ కార్యా లయాలలో ప్రతిఏటా ఖాళీ అవుతున్న పోస్టులను భర్తీ చేయ డం లేదన్నారు. ఖాళీ అవుతున్న పోస్టులను ప్రైవేటు సంస్థల ద్వారా భర్తీ చేస్తూ ప్రవేటు ఏజెన్సీలకు ఆదాయం కల్పిస్తు న్నారన్నారు. రాష్ట్రం లోని అత్యంత వెను కబడ్డ ప్రాంతమైన సత్యసాయి జిల్లా నిరు ద్యోగ యువతకు ఉపా ధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నా యని జిల్లా కార్య దర్శి వేమయ్య అన్నారు. సత్యసాయి జిల్లాలో ఏర్పాటు చేసిన కియా కార్ల తయారీ కర్మా గారంలో స్థానిక యువ తకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని, కేవలం గ్రేడ్4 ఉద్యో గాలు ఇస్తు న్నారని వాటిలోనూ 100 పోస్టులకు ఒకటి మాత్రమే అందిస్తూ జిల్లా యువతకు ఉద్యో గాలు అందిం చామంటూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పు కోవ డం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో నిరుద్యోగ యువతకు లబ్ధి కలిగే లా యువజన మేని ఫెస్టో, అలాగే ప్రభుత్వ శాఖల లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగులకు ఆదుకోవాలని, నిరు ద్యోగ సమస్య తగ్గిం చాలని లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జే వి రమణ, మండల కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్, సిపిఐ నాయకులు గుంజేపల్లి కృష్ణయ్య, డాబా రామకృష్ణ, తిప్పయ్య, లింగన్న, అనిల్, ప్రకాష్ పాల్గొన్నారు.



# హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## – ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలోని కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థులు ఫీజు కట్టలేదని హాల్ టికెట్ ఇవ్వకుండా ఫీజు పూర్తి చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న కళాశాల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం దగ్గర మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య , కుళ్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గరికి వస్తున్న సందర్భంగా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా కార్పొరేట్ ప్రైవేట్ కళాశాల యాజమాన్యులు వేధిస్తున్నారు. ప్రధానంగా నారాయణ, చైతన్య, శ్రీ సాయి ,మాస్టర్స్ కళాశాలలో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు తమ తల్లితండ్రులకు కాల్ చేసి మీ బిడ్డల ఫీజులు పూర్తి చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు. జిల్లాలో ఉన్న ఆర్వో గారేమో కళాశాలలో హాల్ టికెట్ తో సంబంధం లేదని,నెట్ లో డౌన్లోడ్ చేసుకొని నేరుగా వెళ్ళండి అని చెప్పుతున్నప్పటికీ, డేస్ కాలర్ చదివే విద్యార్థులైతే అలా చేయగలరు కానీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు బయటకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం ఉండదు. అదే ఆసరాగా తీసుకొని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ విద్యా సంవత్సరం ఫీజు పూర్తి చెల్లిస్తేనే హాల్ టికెట్ జారీ చేస్తామని విద్యార్థులను భయపెడుతున్నారు. పరీక్షలు దగ్గరికి వస్తున్న సమయంలో విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టకుండా హాల్ టికెట్ రాలేదన్న బాధతో విద్యార్థులు భయపడుతున్నారన్నారు. తక్షణమే ఆర్ ఐ ఓ స్పందించి ప్రతి కళాశాలకు సర్కులర్ జారీ చేసి ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలలకు వెళ్లి హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ,ఉమా మహేష్, నాయకులు చందు, హరికృష్ణ ,ఆనంద్, రారాజు, అశోక్, ప్రసన్న పాల్గొన్నారు.

# చౌలూరులో రామకృష్ణారెడ్డి జయంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం రూరల్ చౌలూరు గ్రామంలో మంగళవారం వైసీపీ మాజీ సమన్వయకర్త స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి 47 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్వర్గీయ రామకృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా విచ్చేసి రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి రామకృష్ణారెడ్డి అమర్ రహే, రామకృష్ణారెడ్డికి జోహార్లంటూ నినాదాలు చేశారు.స్వర్గీయ రామకృష్ణారెడ్డి నీ స్మరించుకొని స్థానిక గ్రామంలో, సేవా మందిర్ అందుల పాఠశాలలో భోజన సదుపాయం కల్పించారు, ఈ సందర్భంగా వైసిపి నాయకురాలు మధుమతి రెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు స్వర్గీయ రామకృష్ణారెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ కుటుంబానికి వీర విధేయుడుగా ఉంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయానికి అనుగుణంగా ఇటు పార్టీకి , అటు ప్రజాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. రామకృష్ణారెడ్డి దుండగుల చేతిలోహ హతమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలు నేటికీ తమ కళ్ళ ముందు కంటికి కట్టినట్లు అగుపిస్తున్నాయని అభిప్రాయ పడ్డారు ,రామకృష్ణారెడ్డి ఆశయానికి అనుగుణంగా సమాజ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ రామకృష్ణారెడ్డి తల్లి లక్ష్మీనారాయణమ్మ, భార్య జోష్నా రెడ్డి, తనయుడు తసన్ రెడ్డి, బావ నాగభూషణ్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో పెరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అనంతపురం జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పాల్గొని మాట్లాడారు. రాజకీయ ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు మాదిగలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతవరం జిల్లా చెందిన నాయకులు మల్లేశు, శ్రీనివాసులు, ఆదిశేషు ,శీల తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పట్టణ శివారు ప్రాంతంలోని బైపాస్ రహదారి ఫ్లైఓవర్ సమీపాన ఆది వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగుల గుబ్బల గ్రామానికి చెందిన నర్సింహులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం చికిత్స పొందుతూ నరసిం హులు (22) చికిత్స మృతి చెందాడు. వ్యవ సాయ పనుల ద్వారా జీవనం సాగించి ఆ పేద వ్యవసాయ కుటుంబానికి ఆసరాగా ఉన్న కుమారుడు అకాల మృతిచెందగా, ఇంటి పెద్ద తీవ్ర గాయా ల పాలు కావడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నా యి.

## కాంగ్రెస్ మొదటి హామీ ఇందిరమ్మ అభయం నిరుపేదలకు వరం

### – మైనారిటీ అధ్యక్షులు మెహతార్ ఫైజుల్లా

తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సిపిఎం, సిపిఐ వామపక్ష నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మెహతార్ ఫైజుల్లా మంగళవారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తాడపత్రి పట్టణ కాంగ్రెస్ కార్యాలయం నందు మాట్లాడుతూ ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో సోమవారం జరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ మొదటి హామీని ఇందిరమ్మ అభయం పేరుతో ప్రతినెల నిరుపేద కుటుంబానికి 5 వేల రూపాయలు పథకము నిరుపేదలకు వరం లాంటిదని మరికొన్ని అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమయ కమిటీ సభ్యులు నజీర్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు మనియార్ గౌస్ పీర్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ అలీ, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా,పట్టణ ప్రధాన కార్యదర్శి క్వాజామొహి దీన్, అబ్దుల్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.









శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి గట్టు రామాంజినేయులు | రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి కె.నరేష్, | తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థి వీరనాగరాజు

# జైభీమ్‌రావు భారత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటన

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జైభీమ్‌రావు భారత పార్టీ తరపున అనంతపురము జిల్లాలోని శింగనమల, రాప్తాడు, తాడిపత్రి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమర్ ప్రకటించారు. ఎస్సీ రిజర్వ్‌డ్ శింగనమల నియోజకవర్గం నుంచి గట్టు రామాంజినేయులు, రాప్తాడు నియోజకవర్గం నుంచి కె.నరేష్, తాడిపత్రి నియోజకవర్గం నుంచి వీరనాగరాజులను పోటి చేయనున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు గట్టు రామాంజినేయులు, కె.నరేష్, వీరనాగరాజు మాట్లాడుతూ తమను ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించడంపై పార్టీ వ్యవస్థాపకులకు జడ శ్రావణ్‌కుమర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణ, ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలు అత్యధికంగా రాష్ట్రంలో ఉన్నప్పటికి అగ్రవర్ణాల రాజకీయ పార్టీలను ఈ వర్గాలకు ఓటు బ్యాంకు వాడుకుంటున్నారని, రాజకీయ పార్టీల మోసాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వివరిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులకు గట్టి పోటి ఇస్తామని వారు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2024 డైరీని మంగళవారము రహదారి భవనా ల శాఖ అనంతపురం సర్కిల్ పర్యవేక్షణ ఇంజనీర్ ఓబిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్ , జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు సాంబశి వమ్మ, రహదారులు భవనాల శాఖ సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ,అనంతపురం నగర అధ్యక్షులు రఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ తాలూకా కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# 29న తాలూకా కేంద్రాలలో ధర్నాలను విజయవంతం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఈనెల 29న జిల్లాలోని పాత తాలూకా కేంద్రాల వద్ద ధర్నాలు, తాసిల్దార్లకు వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ ధర్నాలకు ఉపాధ్యాయులను, ఉద్యోగులను పెన్షనర్లను ,కార్మికులను ఆహ్వానించాలన్నారు. జిల్లా సబ్ కమిటీ మెంబర్లు ,రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా ప్రత్యేక ఆహ్వానితు లు, మహిళా నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, కార్యక్రమానికి తాలూకా కేంద్రాల్లో పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ ,జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, ఓబులేసు ,రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి ,వెంకటరమణ, నాయకులు వన్నప్ప , శ్రీనివాసులు, మహేష్ ,రామ్మూర్తి ,ఓబులేసు, ఆంజనేయులు ,తిప్పేస్వామి ,ఎం శ్రీనివాసులు, మదన్ మోహన్ ,ఎల్లప్ప, రామంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులపై తుపాకుల మోత మోగించడమే రామరాజ్యమా?

**– రానున్న ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి సమాధి కట్టండి – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య**

**కదిరి, మేజర్ న్యూస్ :**
రాత్రి, పగలు కష్టపడి పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పిం చమని రోడ్డు పైకి వస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులపై తుపాకీల మోత మోగించడమే రామ రాజ్యం అని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య ప్రశ్నిం చ్చారు. పట్టణంలోని రోడ్లు భవనాలు అతి ధిగృహం నందు మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతన్న లను వారు పండించే పంటలకు కనీసం మద్దతు ధరలు ఇవ్వా లని రైతులు ఆందో ళన చేస్తుంటే దేశంలో పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం కర్కశంగా ప్రవర్తించి పోలీసుల ద్వారా రైతులను కాల్చి చంపుతుందని వారు పండించే పంట లకు కనీస ధరలు కావా లని అడిగితే రైతుల గుండెల్లో తుపాకి తూటాలు పేలుస్తూ ఈ దేశ సంపదను దోచుకుం టున్న కార్పొరేటర్ల కు రెడ్ కార్పెట్ వేసి వంగి వంగి గులాంగిరి చేయ డమేనా వారు చెప్పే రామరాజ్యం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ ప్రశ్నించారు. మూడు వ్యవసాయ నల్ల చట్టా లను తీసుకువస్తే వాటిని రద్దు చేయా లని ఢిల్లీలో రైతులు నిరవధిక పోరాటం చేసి రద్దు చేయించుకు న్నారన్నారని గుర్తు చేశారు. రైతులపై బీజేపీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన దాడిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. 2021లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇటువంటి నిరంకుశత్వ కిరాతకమైన బిజెపి ప్రభుత్వాన్ని రైతులు రైతులకు మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు బిజెపి పార్టీని రానున్న ఎన్నికలలో ఈ దేశం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్ని కలలో రాష్ట్ర ప్రయో జనాలను రాష్ట్ర భవిష్యత్తును రైతన్న ప్రయోజనాలను దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బిజెపి నీ ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ సత్య సాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమంతు రెడ్డి, జై వి రమణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లం రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## 29న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి

**- ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బికే ముత్యాలప్ప**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాత తాలూకా కేంద్రం వద్ద ఈనెల 29వ తేదీ 10 గంటలకు జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బికే ముత్యాలప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యను ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు చేయాలని, 30శాతం మధ్యంతరం మృతిని వెంటనే ప్రకటించాలని, సి పీ ఎస్ ను రద్దు చేయాలని 11వ పిఆర్సి బకాయిలతో పాటు పిఎఫ్, ఏపీజిఎల్ఐ లోనులు ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్స్ ను 70 నుండి 75 మధ్య వయసున్నవారికి 10 శాతం, 75 నుండి 80 మధ్య వయసు గల వారికి 15 శాతం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న రెండు డిఏలను మంజూరు చేస్తూ, గత డియల బకాయిలను విడుదల చేయాలని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం ఈనెల 29న నిర్వహించే ధర్నాలో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె. బలరాముడు ఎస్. రవీందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు మండల పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, శివానంద, జగదీష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు చుక్కలు చూపుతున్న శానిటరీ ఇన్స్పెక్టర్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో శాని టరీ ఇన్స్పెక్టర్ గా విధుల్లో. చేరినారు.ఇతను గతంలో కర్నూల్ జిల్లా గూడూరు నగర పంచాయతీ మునిసిపల్ కమిషనర్ గా పనిచేస్తూ , అవినీతి నిరోధక శాఖ వారికి లంచం తీసుకుంటూ అక్టోబర్ 10,2020 న పట్టుబడ్డాడు,ప్రస్తుతం ఆ కేసు విచారణ జరుగు తోంది. విచారణ పూర్తి కాక మునుపే తనకు ఉన్న ఆర్థిక ,రాజకీయ అండదండలతో కదిరి శానిటరీ ఇన్స్పెక్టర్ గా పోస్టింగ్ తెచ్చుకున్నాడు.మునిసిపల్ కమిషనర్ నుండి డిమోషన్ ఆయి శానిటరీ ఇన్స్పెక్టర్ గా కదిరి వచ్చారు. శానిటరీ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు బొజ్జ ప్రహ్లాద చేపట్టారు. ప్రజలను ,వ్యాపారస్తులను దోచుకోవడమే ధ్యేయంగా పని చేస్తు న్నారని పట్టణంలో ఆరోపణలు వినిపి స్తున్నారు.
చికెన్ షాప్లు షేప్ లు, బేకరీ లు, ఆయిల్ మిల్లులు,రైస్ మిల్లుల, ఇతర మాంస పు మార్కెట్ లు, కూరగాయల మార్కెట్ ల నుండి లంచాలు వారాంతపు వసూలు నుండి నెలసరి వసూ లు వ్యాపారుల ఆరోపణగా ఉంది. హొటల్, రెస్టారెంట్ ల నుండి నాన్ వెజ్ పార్సె ల్ లు ప్రతి రోజు సమ యానికి ఇంటికి చేరాలనీ, అలాగే ఉచితం గా నూనె , కూరగాయలు,సరుకులు ,మాంసం ఇవ్వ కుంటే వార్డ్ సచివా లయ శానిటేషన్ సెక్రటరీ ల మీద ఒత్తిడి పెంచి,మరుసటి దినం తనిఖీ లు ,జరిమానా లు అని వ్యాపారులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శలు వినిపిస్తు న్నాయి. ఈయన ఒత్తిడి భరించలేక పలువురు వార్డ్ సచివాలయం మహిళ సిబ్బంది సెలవు మీద వెళ్లేందుకు సిద్ధపడటం జరుగుతోంది. మునిసి పల్ మహిళ శానిటే షన్ సిబ్బంది నీ, కార్మికులను అవహే ళన మాట్లాడు తున్నట్లు వారు వాపో తున్నారు. అధికారి ప్రవర్తన పై విచారణ చేసి తగు చర్యలు తీసుకో వాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## హర్షం వ్యక్తం చేసిన కురుబలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నా యుడు కురుబలుకు ప్రాదాన్యత కల్పిస్తూ పెనుగొండ శాసన సభ్యులు గా సవితమ్మ కు అవకాశం కల్పిం చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు. కురబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలె రామ్మోహన్, టీడిపి నాయకులు నరసిం హులు, శివన్న. ,లక్ష్మపతి, నిరంజన్, బయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**– కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు మన జగనన్న అని తాడిపత్రి పట్టణం పరిధిలోని 9 వ వార్డు నందు మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి పర్యటించారు. ఆయన పర్యటిస్తూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుపుతూ ప్రజలకు సంక్షేమం–అభివృద్ధిని వారి ఇంటివద్దకే చేరవేస్తూ, సుపరిపాలన అందిస్తున్న నాయకులు ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇదే విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు



ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు .ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డికి ఘన సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్టియు 77వ జిల్లా వార్షికోత్సవంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నీలూరు రమణారెడ్డినిమంగళవారం ఆత్మకూరు మండలం సనప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, సహచర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తనపై మరింత బాధ్యత పెరిగిందని,జిల్లాలోని ఉద్యోగస్తులకు ,ఉపాధ్యాయులకు సమస్యలను ప్రత్యేకంగా స్వీకరించి వాటిని పరిష్కరించ డానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ, ఉపాధ్యాయినిలు లలిత, చంద్ర కళ, కవిత, హరిత, అరుణకుమారి, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, ప్రభాకర్, రామ మోహన్, జి నాగరాజు, మురళి, శ్రీ రవి, శ్రీ మదన్ మోహన్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్బిఎన్ విద్యార్థుల 'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గాంధీ ఆశయ సాధన దిశగా, పరిసరా లను స్వచ్ఛందంగా పరిశుభ్రం చేసుకోవా లని అనారోగ్యము లేని స్వచ్ఛమైన సమా జాన్ని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛతాహి సేవ ఒక్కరోజు కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక అనంతపురం ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాల లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ విభాగాధిపతి డాక్టర్ నగరూరు రసూల్, వి రమాదేవి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి ప్రభాకర్ రాజు ర్యాలీని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రైల్వే స్టేషన్ , బస్టాండ్ ఆవరణలను శుభ్రం చేసి ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమానికి సైదా రమావత్ ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ హైదరాబాద్, ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి మురళీధర్ రావు, ఎస్కే యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ పి ఓ. సి ఎం అనురాధ. ఎన్ఎస్ఎస్ఎల్ ఆదినారాయణ రెడ్డి, అశోక్ కుమార్ రైల్వే మేనేజర్ అనంతపురం,కె మూర్తి అనంతపురం బస్టాండ్ మేనేజర్ నేషనల్ యూత్ అవార్డు భరత్, జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సాంబ అశోక్ అభి శివ మునిష్ నారాయణస్వామి లిఖిత అంకిత రేణుక కల్పన రుక్సానా జ్యోతిర్మ దరాజ్ వెంకటేశ్వరమ్మ శిరీష తదితర విద్యార్థిని విద్యార్థులు 200 మంది పైగా పాల్గొన్నారు

## క్రికెట్ క్రీడాకారుడు హనుమ విహారికి క్షమాపణ చెప్పాలి

**– టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్**

మడకశిర మేజర్ న్యూస్ : ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు హనుమవిహారికిక్రీడాస్ఫూర్తిని అందించి ప్రోత్సహించాల్సిన పాలక వైకాపా సర్కారు మానసికంగా దెబ్బతీసిన వైనం క్షమించరానిదని భేషరతుగా అ క్రీడాకారుడుకి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మద్దనకుంట సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మడకశిర మండల పరిధిలోని హరే సముద్రం గ్రామంలో క్రీడాకారుడు హనుమాన్ విహారిపై పాలకులు అనుసరిస్తున్న తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.వైసీపీ నాయకుల అహంకారిక దోరణితో ఏపీ లో క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని దెబ్బ తీస్తోందని ధ్వజం ఎత్తారు. రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఆడదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటం చేశారే తప్ప, నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చి ఆడండి అంటే యువత పారిపోతున్నారని జోష్యం చెప్పారు. అంతేకాకుండా మేటి క్రీడాకారులను పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తుందన్నారు. పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచారు. మేటి క్రీడాకారుడైన విహారీని పొరుగు రాష్ట్రానికి వెళ్లే విధంగా అనుచితంగా వ్యవహరించిన జగన్ ప్రభుత్వం హనుమ విహారికి మంత్రి క్షమాపణలు చెప్పడంతో పాటు తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు.

